# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




లోపలి పేజీలో

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం : ఏలూరు ఎంపి పుట్టా మహేష్


సంపుటి:01 సంచిక:11 శనివారం అక్టోబర్ 26, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana


# ఇది ప్రెస్ క్లబ్బా..




# లేక గబ్బుపట్టిన గ్లబ్బా

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలం నాలుగో స్తంభం జర్నలిజం. ఏ వ్యవస్థకు లేని విలువ గౌరవం ఒక్క జర్నలిజంకే ఉంది.మిగిలిన వ్యవస్థలు పనికిరాని వి కాదని పెడ అర్థం తీస్తే తప్పవుతుంది.అలాంటి ఉన్నత విలువలు కలిగిన జర్నలిజం వ్యవస్థ రోజు రోజుకు దిగజారి పోతుందంటే దానికి కారణం ఎవరు.ఈ వ్యవస్థ లో ఉన్న కొంత మంది స్వార్థ పరులు కాదా..ప్రజాస్వామ్యం లో ఇంకొకరిని వేలెత్తి చూపే ముందు మన వీపు మనము చూసుకోవాలన్న చిత్తశుద్ధి ఎందుకు లోపిస్తుంది. జర్నలిజానికే ఏలుబడి అవుతుందని కాటికీ కాలు చాపే వయస్సులో కూడా నడవడానికి వీలు లేకున్నా, మాటలాడినికి ఓపిక లేకున్నా press అనే ఐదు అక్షరాలు అన్ని వాహనాలపై రాసుకుని ఏలుబడి సాగిస్తున్న ఈ పెద్దలు తమ అవినీతి చాపకింద నీరులా ప్రాకుతుందనే విషయాన్ని నర్మగర్భంగా ఉంచడానికి గల కారణాలు ఏమిటో వారికయిన అర్థమవుతున్నాయా లేదో మరి.ఒక నాడు కలం కున్న పదును చూసి ఖంగుతిన్న కాకలు తీరిన వీరులు కూడా తమ అవినీతిని కట్టడి చేసుకునే వారు.జీర్ణించుకోలేక ప్రాణాలు తీసేవారు.ఇవన్నీ గతంలో ఉండేవి. వర్తమా నం లో భిన్న మైన పరిస్థితి దాపురించడానికి వ్యవస్థలో ఉన్న అవినీతిని ప్రశ్నించాల్సిన ' కలం ' అవినీతికే అండగా ఉండడమే.కాక పోతే మరేమంటారు.

ఇత రుల మూలలను వెలికి తీసే సత్తా ఉన్న జర్నలిజం పూట పూటకు కూటికోసం అడుక్కుతినే స్థాయికి దిగజారి పోయింది. వీటిని కట్టడి చేయా ల్సిన జర్నలిస్టుల సంక్షేమ సంఘాలు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారై సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ ఎంతో హుందాగా నడుస్తుంది.హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఉన్న సదుపాయాలు సూపర్ గా ఉంటాయి.కానీ రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్ కి విజయవాడ ప్రెస్ క్లబ్ ఆ స్థాయికి ఎదగాల్సిఉంది కానీ ఒక జిల్లా స్థాయి ప్రెస్ క్లబ్ కంటే దారుణంగా ఉండటం ఇక్కడి జర్నలిస్టు నేతల తీరా లేక ఇంకేమైనా ఉందా అన్న పరిస్థితి దాపురించింది. ఇప్పటికే జర్నలిస్టులంటే బిక్షగాళ్ల కంటే అద్వాన్నంగా చూస్తున్న పరిస్థితి. గత ఐదు సంవత్సరాలలో ఆయితే జగన్మోహన్ రెడ్డి బిక్షగాళ్లకంటే దారుణంగా చూసారు.

అంతకుముందు టీడీపీ ప్రభుత్వ హయాం లో ఏలుబడి సాగించిన పెద్దలే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏలుబడి సాగించారు. అయితే ఆ ఏలుబడి తమ సొంతానికే పరిమితం అయ్యింది.ఇదంతా ఓ విధమైతే ఇప్పటికే అనేక నేరరమయ సంఘటనలలో భాగస్వామ్యం అయ్యి అరెస్టులు, ఆరోపణలు ఎదుర్కొంటూ విలువలు దిగజార్చుకుని జీవించడానికి సిద్ధమైన


మిగతా 2లో


-బకాయిలు కోట్లలో...బడాబాబులకు తప్పని చీవాట్లు
-అంధకారంలో అక్షరాలు..
-అన్నీ బడాయి మాటలు...
ఆ వెనుక కుట్రలు
-అన్నీ ఆంక్షలే...ఆచరణలో అన్నీ కాంక్షలే..
-ఆశయాలు అబ్బో అనేటట్లు.. -అమలు మాత్రం అబ్బే అన్నట్లుగా...
-అది అందరిదీ ...కానీ పెత్తనం కొందరిదే ..
-శాలువా సన్మాలు సూపర్... -సంక్షేమం మాత్రం తూచ్...
-చచ్చినోడికి లేదు కనీస పలక రింపు...
-అడిగినోడికి బెదిరింపులు...
-అన్యాయం కదా అంటే అంతా మా ఇష్టం మంటే...
-బెజవాడ లోనే ఇంత భావదారిద్యం
-ఇక్కడేమైన నియంతలు ఉన్నారా..
-ఇక్కడ వారిదే శాసనమా..
-టీ సిగరెట్లకే లక్షలు ఖర్చు చేయొచ్చుట...
-జర్నలిస్ట్ సంక్షేమం పేరుతో సంక్షోభం సృష్టిస్తున్నారా..
-ఏమిటీ ఖర్మ.. ఎందుకింత దౌర్భాగ్యం ..

## YSR అభిమానులకు వైఎస్ షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ



ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

APCC అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి బహిరంగ లేఖ రాశారు. YSR అభిమానులకు వైఎస్ షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ రాశారు.

వైఎస్ షర్మిలా రెడ్డిAPCC చీఫ్ ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి గారి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలదు. అయినా YSR అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది.అమ్మ వైఎస్ విజయమ్మ గారు, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. "రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే", తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, తక్కువ చేసో చూడలేదు. నాన్న బ్రతికి ఉన్నన్ని రోజులు ఒకే మాట అనేవారు. "నా నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం". వైఎస్ఆర్ గారు బ్రతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో, నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ కి సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి గారు ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి గారి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గారు "గార్డియన్ " మాత్రమే. అన్నీ వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టలనేది జగన్ మోహన్ రెడ్డి గారి భాధ్యత. ఇది రాజశేఖర్ రెడ్డి గారి మేండేట్. వైఎస్ఆర్ ఈ ఉద్దేశ్యాన్ని ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, సన్నిహితులందరికి,స్పష్టంగా తెలిసిన విషయం. (Including: కేవీపీ రామచందరరావు గారు, వైవి సుబ్బారెడ్డి గారు, విజయసాయి రెడ్డి గారు ).నాన్న బ్రతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో, సరస్వతి అయినా... భారతి సిమెంట్స్ అయినా... సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా... నలుగురి బిడ్డలకు సమాన వాటా ఉండాలి అన్నది వైఎస్ఆర్ మాండేట్. ( ఒక్క సండూరు మినహాయించి ). రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికి ఉన్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్ఆర్ హఠాత్తుగా మరణించారు. ఆ తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈ రోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు.స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి గారు చెప్పుకుంటున్న ఆస్తులు అన్ని కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు.. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు.


మిగతా 2లో




## వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అత్యవసరం


2లో





2


## 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఏర్పాట్లు

### -29 నుంచి బుకింగ్, విధివిధానాలు ఖరారు

దీపావళి నుంచి ప్రారంభం కానున్న ఉచిత గ్యాస్ పంపిణీపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక అప్డేట్ ఇచ్చారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 29వ తేదీ నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ఉంటాయన్నారు.

ఆ రోజు ఉదయం 10గంటల నుంచి వినియోగదారులు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు ₹894 కోట్లు అందిస్తామని, ఈ నెల 29వ తేదీన సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆయిల్ కంపెనీలకు చెక్కు అందజేస్తాం అన్నారు. సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుందని తెలిపారు. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ కావడం జరుగుతుంది అని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## గత ఐదు ఏళ్లల్లో కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరిగింది : మంత్రి నిమ్మల



## జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులకు తక్షణమే ముగింపు పలకాలి


2లో




## హైకోర్టులో ముగ్గురు న్యాయమూర్తుల నియామకం



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు నియమితులయ్యారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులోనే న్యాయవాదులుగా సేవలందిస్తున్న కుంచం మహేశ్వరరావు, తూట చంద్ర ధనశేఖర్, చల్లా గుణరంజన్‌లను అదనపు జడ్జిలుగా నియామకానికి రాష్ట్రపతి ఆమోదం లభించింది.వీరి నియామకం కోసం ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిలతో చర్చించిన తర్వాత వీరిని ఏపీ హైకోర్టులో అదనపు జడ్జిలుగా నియమిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఎక్స్‌లో వెల్లడించారు. అలాగే, కర్ణాటక హైకోర్టులో అదనపు జడ్జిగా ఉన్న జస్టిస్ సిద్ధయ్య రాచయ్యను అదే హైకోర్టులో శాశ్వత జడ్జిగా నియమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఏపీ హైకోర్టులో 26 మంది న్యాయమూర్తులు పనిచేస్తున్నారు. వీరిలో సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ నరేందర్ పేరును ఉత్తరాఖండ్ హైకోర్టు సీజేగా ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. తాజాగా వీరి నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరింది.

## ఆస్తుల్లో షర్మిల వాటా ఉంటే ఈడి ఎందుకు షర్మిలపై కేసులు పెట్టలేదు : వైవీ సుబ్బారెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



జగన్ జైలుకు వెళ్ళటానికి కాంగ్రెస్, టీడీపీ పెట్టిన అక్రమ కేసులు కారణం అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. అయితే ఆ కేసుల్లో భాగంగా ఈడీ విచారణ చేసి ఆస్తులు అటాచ్ మెంట్ చేసింది. ట్రాన్స్ ఫర్ చేయద్దు అని హైకోర్టు చెప్పినా షేర్లు ట్రాన్స్ ఫర్ చేసారు. అంటే టీడీపీ కుట్రలో మనం కూడా భాగం అయ్యామని అనిపిస్తోంది. వాస్తవాలు చెప్పేందుకు NCLT నీ జగన్ ఆశ్రయించారు.


మిగతా 2లో


## రూ.10 నాణెం రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చు


2లో


సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ కీలక ప్రకటన

ప్రజాభూమి

### రూ.10 నాణెం రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చు

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
రూ.10 నాణెం చెల్లుబాటుపై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక జనరల్ మేనేజర్ ధారాసింగ్ నాయక్ కీలక ప్రకటన చేశారు. రూ.10 నాణేలు చట్టబద్ధమైనవేనని, వీటిని రోజువారీ లావాదేవీలకు ఉపయోగించవచ్చని ఆయన వెల్లడించారు.

హైదరాబాద్‌లోని కోఠి బ్యాంకు వద్ద రూ.10 నాణేల చలామణిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నాణేల చలామణిని వ్యాపార లావాదేవీలకు ఉపయోగించాలనే ఆర్బీఐ ఉత్తర్వుల మేరకు విస్తృత అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.తమ బ్యాంకు ఖాతాదారులు ఎవరైనా ఈ నాణేలను నిరభ్యంతరంగా వినియోగించవచ్చని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ఇవి చెల్లుబాటు అవుతున్నాయన్నారు. రూ.10 నాణేలపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. రూ.10 నోటు కంటే నాణెం ఎక్కువ కాలం మన్నికతో ఉంటుందన్నారు.

# ఇది ప్రెస్ క్లబ్బా...లేక గబ్బుపట్టిన గ్లబ్బా

మొదటిపేజీ తరువాయి
జర్నలిస్టులను కట్టడి చేసి మంచి నడవడికలో నడిపించాల్సిన జర్నలిస్టుసంఘం నేతలు కూడా అవినీతి ఆరోపణలు ఎదుర్కొవడం సిగ్గు చేటు.అదికూడా సాటి జర్నలిస్టుల నుంచి.గతంలో గాని వర్తమానం లో దారి దోపిడీ దొంగలు,ఆఖరికి బిక్షగాళ్ల కు కూడా ఐకముత్యంతో ఉండి వారు వారు పొట్లాడుకున్న ఇతరుల ప్రమేయము లేకుండా చూసుకొంటారు.కానీ ఒక్క జర్నలిస్టుల లోనే ఐకమత్యం లేక చివరికి టీ సిగరెట్ల పేరుతో ప్రెస్ క్లబ్ పేరుతో దోచుకుంటున్నారని ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్నాయంటే ఈ పరిస్థితి దాపురించడానికి గల వ్యక్తులు అది ఎవరైనా ఎంతటివారైనా సిగ్గుతో తలదించుకోవాలి.ఎప్పుడో స్థాపించిన ప్రెస్ క్లబ్ లో రోజు వారి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎంతో కొంత ఆదాయం లేకుండా పోలేదు అయిన జలవనరుల శాఖకు కోటీ ఎనబై లక్షల బకాయిలు ఉన్నాయని నోటీసులు మున్సిపల్ నోటీసులు నీటి పన్నులు ఇలా ఒక్క రూపాయి చెల్లించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ సన్మాలు సత్కరించటం చేసుకుంటూ ప్రెస్ క్లబ్,యనియన్ నాయకత్వాన్ని అడ్డుపెట్టుకుని అడ్డదారీలో రాజకీయాలు చేయడం కోసమే తప్ప ఒక జర్నలిస్టు ఛస్తే పూల దండ వేయలేని వారు కరోనా కేజీ బియ్యం ఇవ్వలేని వారు బుడమేరు వరదల్లో ఒక కుటుంబానికి అండగా ఉండిన దాఖలాలు లేవు.

కానీ ఫొటోలు కోసం ఉనికి కోసం విరాళాలు ఇవ్వడం మాత్రం చూస్తే వీరి సంక్షేమం ఎలాంటిదో అర్ధమవుతుంది.

సంక్షేమం అని చెప్పే ముందు అది చేయకపోయినా పర్వాలేదు కానీ సంక్షోభంలో ఉంచితే వీరేనా జర్నలిస్టుల సంక్షేమ వారధి అన్న అనుమానం కలుగుతోంది.శాసించే స్థాయి యాచించే స్థాయికి తీసుకవస్తున్న ఇలాంటి వారికి నిజమైన జర్నలిస్టులు గట్టి బుద్ది చెప్పకపోతే భవిష్యత్ ప్రమాదకరంగా మారితుందనేది సత్యం.

ప్రభుత్వాలు కూడా నిజ నిర్ధారణ కమిటీ వేసి చర్యలు చేపట్టకపోతే రాబోవు రోజుల్లో జర్నలిజం ఇంకా మసకబారిపోతుంది.

# వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అత్యవసరం

రాయ్‌పూర్ : దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం కోసం వైద్యరంగంలో ఆధునిక సాంకేతికత అత్యవసరమని రాష్ట్రపతి పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఉన్నత విద్యా సంస్థల స్నాతకోత్సవాల్లో పాల్గొనేందుకు రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి చత్తీస్‌గఢ్ చేరుకున్నారు.రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో శుక్రవారం నిర్వహించిన రెండవ స్నాతకోత్సవంలో ఆమె మాట్లాడారు. ప్రజల జీవితాలను రక్షించడంతో ముడిపడి ఉన్నందున వైద్య నిపుణుల నిర్ణయాలను వెల్లడించడంలో విస్తృతమైన బాధ్యతలను కలిగి ఉన్నారని అన్నారు. 2047 నాటి వికసిత్ భారత్ కలను సాకారం చేయడంలో వైద్య నిపుణులు నిర్ణయాత్మకమైన పాత్ర పోషిస్తారని అన్నారు.ఆధునిక సాంకేతికత మానవుని జీవితాన్ని వేగంగా ప్రభావితం చేసే యుగంలో మనం ఉన్నామని, మారుమూల ప్రజల సంక్షేమం కోసం ఈ సాంకేతికతను వినియోగించాలని అన్నారు. ఎయిమ్స్ రారుపూర్ ఈ దిశగా తీవ్రంగా కృషి చేస్తోందని ప్రశంసించారు. గడిచిన 10 ఏళ్లలో మెడికల్ కాలేజీలు, ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్, పిజి సీట్లు పెరిగాయని అన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులకు తక్షణమే ముగింపు పలకాలి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులకు తక్షణమే ముగింపు పలకాలని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పాకిస్తాన్‌ను హెచ్చరించారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రదాడులపై ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తమ దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాలని, మిత్రదేశంగా ఉండేందుకు ఓ మార్గం చూడాలని, లేకుంటే సమస్యలు తప్పవని అన్నారు.తగినపరిష్కారం కనుగొనే వరకు ఉగ్రదాడులు కొనసాగుతూనే ఉంటాయని, దాడులకు మూలం అందరికీ తెలుసునని అన్నారు. 30 ఏళ్లుగా అమాయకులైన పౌరుల హత్యలను తాను చూశానని అన్నారు. మనం పాకిస్తాన్‌లో భాగం కానప్పుడు, ఈవిధంగా దాడులకు తెగబడి వారి భవిష్యత్తును వారే ఎందుకు నాశనం చేసుకుంటున్నారని ప్రశ్నించారు.మన సహోద్యోగులు చాలా మంది అమరులయ్యారని, ప్రతి ఏడాది ఇది కొనసాగుతోందని అన్నారు దీనికి బాధ్యులు ఎవరో మీకు తెలుసునని, కాశ్మీర్‌ను పాక్‌లో విలీనం చేయడానికి ఈ దాడులు సహకరిస్తాయని తప్పుగా భావిస్తున్నారని అన్నారు.

# ఆస్తుల్లో షర్మిల వాటా ఉంటే ఈడి ఎందుకు షర్మిలపై కేసులు పెట్టలేదు

మొదటిపేజీ తరువాయి
అంతే తప్ప తల్లి, చెల్లి పై కేసులు వేయాలని దురుద్దేశం మాత్రం కాదు. NCLT లో పిటిషన్ వేయకపోత్ మళ్ళీ ఇదే టీడీపీ నేతలు జగన్ బెయిల్ రద్దు చేయాలని పిటిషన్లు వేస్తారు. షర్మిల కు మేలు చేయాలని ప్రేమ అభిమానంతో మాత్రమే జగన్ MOU చేశారు.

కుటుంబ సభ్యులు అందరూ మాట్లాడుకుని సంతకాలు చేశారు.జగన్ సొంత ప్రాపర్టీలు అని స్పష్టంగా డాక్యుమెంట్స్ లో ఉంది.

ఆస్తుల పెంచటంలో షర్మిల పాత్ర ఎక్కడా ఉన్నట్టు నాకు తెలియదు. ఆస్తుల్లో షర్మిల వాటా ఉంటే ఈడీ ఎందుకు షర్మిలపై కేసులు పెట్టలేదు. కేవలం జగన్ పై మాత్రమే కేసులు ఈడీ పెట్టింది. డివిడెండ్ గా 200 కోట్లు ఇచ్చారని షర్మిల అనటం సరికాదు. సంస్థలో డైరెక్టర్ గా ఉన్న జగన్ చెల్లి షర్మిలకు ఇచ్చినది తప్ప డివిడెండ్ కాదు. జగన్ సంస్థల్లో సమాన వాటాలు ఇవ్వాలని వైయస్ఆర్ అనుకుంటే అప్పుడే షర్మిల లేదా ఆమె భర్త అనిల్ లను డైరెక్టర్ గా పెట్టేవారు కదా.

వైఎస్సార్ చెప్పి ఉంటే జగన్ వారి పేర్లు పెట్టే వారు అని వైవీ సుబ్బారెడ్డి అన్నారు.

# 31 నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీకి విధివిధానాలను ఖరారు చేశారు. ఏటా మూడు సిలిండర్లను లబ్దిదారులకు అందిస్తారు. ఉచిత సిలిండర్ అందుకోడానికి వైట్ రేషన్‌కార్డుతో పాటు, ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి. సూపర్ సిక్స్‌లో భాగంగా మహిళలకు 3 గ్యాస్ సిలిండర్లను నెలాఖరు నుంచి ప్రారంభిస్తున్నట్టు మంత్రి నాదెండ్ల ప్రకటించారు. రాష్ట్రంలో ఉన్న 1.55కోట్ల గ్యాస్ కనెక్షన్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాన్ని వర్తింప చేస్తామని చెప్పారు.ప్రజలపై ఆర్ధిక భారం ఉండకుండా, ప్రభుత్వం నుంచి అందించే ఆర్థిక వెసులుబాటు ప్రతి కుటుంబానికి అందాలని, జాతీయ స్థాయిలో గ్యాస్ కంపెనీలతో చర్చించి విధివిధానాలు ఖరారు చేసినట్టు చెపోరు.సివిల్ సప్లైస్ శాఖ నుంచి ప్రతికుటుంబానికి వీలైనంత త్వరగా పథకాన్ని చేర్చాలని నిర్ణయించి జీవో జారీ చేస్తున్నట్టు తెలిపారు.అక్టోబర్ 31నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ ప్రారంభం కానుంది. మొదటి సిలిండర్‌ను అక్టోబర్31 నుంచి ఎప్పుడైనా అందుకోవచ్చు.

మొదటి సిలిండర్ మార్చి 31లోపు ఎప్పుడైనా బుక్ చేసుకో వచ్చు. ఎవరైనా ఖాళీ సిలిండర్ ఉంటే బుక్ చేసుకోవచ్చని రేషన్ కార్డు , గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు ఉండాలని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు.ఎల్‌పిజి కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచిత గ్యాస్ అందిస్తామని చెప్పారు. ఆయిల్ కంపెనీలతో ఉన్న డేటా బేస్‌తో పోల్చుకుని సిలిండర్లను అందిస్తామని చెప్పారు.ఉచిత గ్యాస్ సిలిండర్లకు అక్టోబర్ 29 నుంచి బుకింగ్స్ ప్రారంభం అవుతాయి. 29 ఉదయం 10గంటల నుంచి బుకింగ్స్ ప్రారంభిస్తే 31వ తేదీ నుంచి డెలివరీ ప్రారంభిస్తారు. అర్హత ఉన్న వారికి బుకింగ్ ఖరారు కాగానే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్‌ఎంఎస్ అందుతుంది. ఎప్పుడు డెలివరీ అవుతుందో ధృవీకరణ అందుతుంది. 24 గంటల నుంచి 48గంటల్లో డెలివరీ అందిస్తా మని ఆయిల్ కంపెనీలు హామీ ఇచ్చినట్టు మంత్రి చెప్పారు.గ్యాస్ డెలివరీ చేయడానికి రూ. 894.92కోట్ల రుపాయల నగదును అక్టోబర్ 29వ తేదీన అడ్వాన్సుగా ఆయిల్ కంపెనీలకు చెల్లించనున్నారు.

కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల్లో డిబిటి రూపంలో నగదు చెల్లిస్తున్నాయని మంత్రి నాదెండ్ల తెలిపారు. సీఎం సైతం కేంద్ర మంత్రికి వినతి ఇచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేరుగా నగదు చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. అక్టోబర్ 31 నుంచి మార్చి 31 వరకు ఎప్పుడైనా మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎప్పుడైనా మొదటి సిలిండర్ బుక్ చేసుకోవచ్చన్నారు.ఏప్రిల్ 1 నుంచి జులై 31 లోపు రెండో సిలిండర్ అందిస్తామని తెలిపారు. ఆగస్టు 1 నుంచి నవంబర్ 31 వరకు, మూడో సిలిండర్ డిసెంబర్ 1 మార్చి 31 మధ్య కాలంలో అందిస్తమన్నారు.ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు కోసం రూ.2684.75కోట్ల రుపాయలు ఏటా ఖర్చు చేయనున్నారు. ఎవరికైనా ఇబ్బందులు ఉంటే 1967- టోల్ ఫ్రీ నంబరులో ఫిర్యాదు చేయొచ్చని వివరించారు. 31 తర్వాత ఎవరికైనా సమస్య ఉంటే 1967 టోల్ ఫ్రీ నంబరు ద్వారా గ్యాస్ కనెక్షన్లు బుక్ చేసుకోవచ్చని చెప్పారు.గ్యాస్ బుక్ చేసుకున్నపుడు ఆయిల్ కంపెనీలు నుంచి అందించే ఇన్వాయిస్ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులకు చెల్లిస్తుందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాష్ట్రంలో కోటి 45లక్షల రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని మంత్రి నాదెండ్ల తెలిపారు. కోటిన్నర రేషన్ కార్డుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న కనెక్షన్లు 9.65లక్షలు మాత్రమేనని మిగిలిన వాటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నట్టు వివరించారు.మరోవైపు కాకినాడలో 52వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని గుర్తించగా అందులో 29వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించి 11మందిపై క్రిమినల్ కేసులు, ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను ఉపేక్షించమని చెప్పారు.

## YSR అభిమానులకు
# వైఎస్ షర్మిల 3 పేజీల బహిరంగ లేఖ

మొదటిపేజీ తరువాయి
ఆస్తి పంచడం అంటే .. ఇవిగో ఈ ఆస్తులు నీకు, ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే.నేను జగన్ మోహన్ రెడ్డి గారి ఆస్తుల్లో వాట అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి గారు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే.. ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం. నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్ళు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలని కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి గారి అభిమతం గనుక,ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్ళను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తుల్లో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తర్వాత..10 ఏళ్లు జగన్ గారు ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని..నా శక్తికి మించిన సహాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్ధం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో, ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. ఆ 10 ఏళ్లు రాజశేఖర్ రెడ్డి గారు ఊహించినట్లుగానే.. గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీల్లోనీ డివిడెండ్ లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ 200 కోట్లు. వాళ్ళు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్ లో సగం వాటా ఇవ్వడం జరిగింది. అది కూడా అప్పుగా చూపించమన్నారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యారు. సిఎం అయిన వెంటనే జగన్ గారు గుర్తుపట్టలేనంతగా మారిపోయారు. చిన్నచూపు చూడటమే కాకుండా సిఎం అయిన నెలరోజులకే విడిపోదాం అని ఇజ్రాయిల్ పర్యటనలో ప్రతిపాదన పెట్టారు. ఇందుకు అమ్మా, నేను వద్దు అని చెప్పాం. లేదు ససేమిరా విడిపోవాల్సిందే అని పట్టుబట్టాడు. తర్వాత రోజుల్లో ఆస్తులు పంచుకుందామని విజయవాడకు రమ్మన్నారు. విజయవాడకు వచ్చాక, భారతి సిమెంట్స్, సాక్షిలో నాకు ఎక్కువ వాటా కావాలని అడిగాడు. నేను 60 తీసుకుంటా, నీకు 40 ఇస్తా అని చెప్పాడు. అది అమ్మకు కూడా భావ్యం అనిపించలేదు. సగం కంటే ఎక్కువ కావాలని గట్టిగా అనుకుంటే .. 5 శాతం ఎక్కువ తీసుకో.. లేదా 10 శాతం ఎక్కువ తీసుకో.. కానీ 20 శాతం ఎక్కువ కావాలని అడగడమంటే అన్యాయం అనిపిస్తుంది అని అమ్మ చెప్పింది. అయినా ఇంతే అని బుల్డోజ్ చేశారు. తర్వాత అర్ధగంటలో ఈ ఆస్తులు నీకు, ఈ ఆస్తులు నాకు అని తేలిపోయింది. దీని ప్రకారం సాక్షిలో 40 శాతం, భారతి సిమెంట్స్ లో వాళ్లకు చెందిన 49 శాతంలో 40 శాతం, సరస్వతి పవర్ లో 100 శాతం, యలహంక ప్రాపర్టీలో 100 శాతం, వైఎస్ఆర్ నివాసమున్న ఇల్లు, ఇంకా కొన్ని ఆస్తులు నా భాగానికి రావడం జరిగింది. ఆ కొద్దీ వారాల్లోనే MOU తయారయ్యింది. అంతకు ముందు మాట్లాడుకున్న దాని ప్రకారం సరస్వతి సిమెంట్స్ షేర్స్, యలహంక ప్రాపర్టీ అటాచ్ కాలేదు కాబట్టి... అది వెంటనే రాసిస్తామని, మిగతా ఆస్తులు కేసుల వ్యవహారం పూర్తి అయిన తర్వాత బదిలీ చేస్తామని, ఒప్పందం జరిగి సంతకాలు పెట్టాం. నా వాటా నాకు ఇస్తున్నాడు తప్పితే ప్రేమ అభిమానాలతో కాదనేది వాస్తవమైనా, జగన్ మోహన్ రెడ్డి గారిది పైచేయిగా ఉన్నది కాబట్టి.. వాళ్ళు రాసినదానిపై అమ్మ నన్ను సంతకం పెట్టమని కోరింది. కేసుల్లో లేని సరస్వతి, యలహంక ప్రాపర్టీలను, MOU మీద సంతకం పెట్టిన 2019 లోనే ఇవ్వాల్సి ఉండగా.. ఈ రోజు వరకు ఇవ్వాలన్న ఉద్దేశ్యం వాళ్లకు లేదు. అమ్మ గట్టి ఒత్తిడి మేరకు, క్లాసిక్, సందూరు హోల్డ్ చేస్తున్న 52 శాతం సరస్వతి షేర్స్ నీ 2021 లో కొనుక్కోవడానికి అంగీకరించారు. ఇక తర్వాత రోజుల్లో వాళ్ళ ఇండివిడ్యువల్ షేర్లు కూడా అమ్మకు గిఫ్ట్ ఇవ్వడం జరిగింది.అదే 2021లో, నేను రాజకీయాల్లో అడుగుపెట్టడం, మొదట తెలంగాణలో, ఆ తర్వాత కాలంలో ఆంధ్రకు రావడం జరిగింది. తనకు ఇష్టం లేకుండా రాజకీయాల్లోకి వచ్చానని, నన్ను తొక్కడానికి జగన్ మోహన్ రెడ్డి గారు చెయ్యని ప్రయత్నం లేదు. ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం చేస్తే, నన్ను అన్ని రకాలుగా అవమానించడమే కాకుండా, సోషల్ మీడియాలో ఉచ్ఛం, నీచం లేకుండా, పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న దాన్ని అనే ఇంగితం కూడా లేకుండా, వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. నన్నే కాదు, వైఎస్ఆర్ తమ్ముడు వివేకానంద రెడ్డి పర్సనల్ ఫోటోలు సాక్షి మీడియాలో అసభ్యకరంగా ప్రచురించి అతి దారుణంగా వ్యవహరించారు. ఆంధ్ర ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి గారు ఓడిపోయాక.. ఆ ఓటమికి నేను కారణం అని వాళ్ళు బలంగా నమ్మారు. కాబట్టి మాకు విరోధం వద్దని, సెటిల్ చేసుకుందామని, బంధువులను నా దగ్గరకు పంపించడం జరిగింది. మాకు విరోధం వద్దు అంటూనే.. సెటిల్మెంట్ చేసుకోవడానికి ఒక కండీషన్ పెట్టారు. నేను జగన్ మోహన్ రెడ్డి గారి మీద, భారతి రెడ్డి గారి మీద, అవినాష్ రెడ్డి గారి మీద వ్యతిరేకంగా పబ్లిక్ ఫ్లాట్ ఫాంలో మాట్లాడకూడదనేది ఆ కండిషన్ సారాంశం. ఆ కండిషన్ నా వృత్తి ధర్మానికి వ్యతిరేకం కాబట్టి నాకు సమ్మతం అనిపించలేదు. బంధువులు ఎంత ఒత్తిడి చేసినా నేను ఒప్పుకోలేదు. నేను ఒప్పుకోలేదు కాబట్టే సెటిల్ మెంట్ జరగలేదు. సెటిల్ మెంట్ కి ఒప్పుకోలేదని మళ్ళీ కక్ష్య కట్టి, నా మీద, అమ్మ మీద NCLT లో మేము మోసం చేసి షేర్లు తీసుకున్నామని కేసు వేశారు.

పబ్లిక్ లో గత కొన్ని రోజులుగా అమ్మ మీద కేసు వేసిన దుర్మార్గుడు అనే అపకీర్తి ఇప్పుడు వస్తుందని గమనించి.. నా బెయిల్ రద్దుకు కుట్ర చేస్తున్నారనే అభియోగం మోపుతున్నారు. నిజానికి బెయిల్ రద్దు అయ్యే సీన్ లేదు. ఎందుకంటే సరస్వతి షేర్స్ అటాచ్ అవ్వలేదు. కంపెనీల్లో ED అటాచ్ చేసింది షేర్లు కాదు. 32 కోట్లు విలువ జేసే భూములు మాత్రమే. షేర్స్ ట్రాన్స్ఫర్ కి, ఆయన బెయిల్ రద్దు కి ఎటువంటి సంబంధం లేదు.నిజానికి NCLT లో జగన్ మోహన్ రెడ్డి గారు వేసిన కేసు అమ్మ మీద కాబట్టి, ఈ విషయం బయటకు వస్తే, YSR కుటుంబం అప్రతిష్టపాలయితే, యావత్ ప్రపంచం నాలుగు రకాలుగా మాట్లాడితే, అమ్మ ఎంతగానో క్షోభపడుతుందని, ఇది మాలో మేమే విషాన్ని గొంతులో దాచుకున్నట్టు దాచుకున్నాము. ఒక కుమారుడు తన తల్లికి తీసుకురాకూడని పరిస్థితి ఇది. విలువలు, కుటుంబం కోసం పాటుపడే రాజశేఖర రెడ్డి గారి కుమారుడే సొంత తల్లిని కోర్టుకి ఈడ్చుడం, ఆ తల్లికి ఎంత అవమానం.? అందుకే స్వర్గంలో క్షోభిస్తున్న నాన్న కోసం, నా పక్కనే నిలబడి మాటల్లేని వేదన నిండిన మా అమ్మను మరింత బాధపెట్టకూడదని, అన్యాయంగా మాపై కేసు వేసిన సంగతి మేము ఎక్కడా బయట పెట్టలేదు. బయట పడకుండా ఉండటానికి ప్రయత్నం చేశాం. కానీ కేసు వేసిన నెల రోజులకు ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీని వెనుక జగన్ మోహన్ రెడ్డి గారు కారణం అని ఎందుకు అనుకోకూడదు? దుర్మార్గంగా తల్లిని కోర్టుకు ఈడ్చిన జగన్ మోహన్ రెడ్డి గారికి, మమ్మల్ని మోసం చేసిన వాళ్ళుగా చిత్రీకరించడంలోనే ప్రయోజనం ఉంది కదా? నేను జగన్ గారికి ఒక లెటర్ రాస్తే.. అది టీడీపీ హ్యాండిల్ లో పోస్ట్ అయితే... నాకు ఏం సంబంధం? నేనైతే బైబిల్ మీద ప్రమాణం చేయగలను. నా వరకు నేను గాని, నా మనుషులు గాని బయట పెట్టలేదని ప్రమాణం చేయగలం. చంద్రబాబు చేతిలో బాణం కావాల్సిన అవసరం YSR బిడ్డకు లేదు. జగన్ మోహన్ రెడ్డి గారు ఎవరి కొంగు చాటున ఉండి, ఆస్తి, అధికారం కోసం ఇదంతా చేస్తున్నారో రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు.అమ్మ, నేను మోసం చేస్తున్నామని గాని, లేక ఆస్తికోసం అత్యాశ పడుతున్నామని గాని, YSR అభిమానులు భావించకూడదని.. పైనున్న వాస్తవాలు అన్ని మీ ముందు పెట్టడం జరుగుతుంది. ఒక విషయం గుర్తుచేస్తున్నా.. MOU నా చేతుల్లో 5 ఏళ్లు ఉన్నా...దాంట్లో నాకు ఒక్క ఆస్తి కూడా ఇవ్వకపోయినా... ఏ ఒక్క మీడియా కి కానీ, కోర్టుకి కానీ, ఈ MOU నాకు నేనుగా బయటపెట్టలేదు. అవకాశం, అవసరం ఉన్నా...ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు పడినా.. కుటుంబ గౌరవం, YSR పరువు కోసం నేను ఎక్కడా 5 ఏళ్ళు MOU బయట పెట్టలేదు. నాలుగు గోడల మధ్య ఉండాల్సిన MOU ఈరోజు బయటకు వచ్చిందన్నా.. పరస్పరం రాసుకున్న లెటర్లు బయటకు వచ్చాయన్నా.. NCLT లో తల్లి మీద కేసు వేసి సొంత అమ్మకే బ్రతుకు మీద అసహ్యం కలిగించి, YSR అభిమానులను ఎనలేని మానసిక క్షోభకు గురిచేసింది ఎవరో మీకు తెలుసు. కుటుంబ బంధం, స్నేహ బంధంతో మనుషులు ఒక్కటవుతారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో "YSR బంధం" ఏర్పరుచుకున్న ప్రతి YSR బంధువుకి ఈ వివరణ ఇస్తున్నాను. YSR అభిమానులు,అమ్మను నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దని, వాస్తవాలను తెలియ పరుస్తూ అంటూ షర్మిలా రెడ్డి లేఖ రాశారు.

# గత ఐదు ఏళ్ళల్లో కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరిగింది : మంత్రి నిమ్మల

ప్రజాభూమిప్రతినిధి,కొవ్వూరు
కొవ్వూరు ఔరంగాబాద్ వాడపల్లి ఇసుక ర్యాంపులను తనిఖీ చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు.. ఉచిత తీసుకుని ప్రజలకు అందించడమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఇసుక ర్యాంపులలో ఆన్లైన్ ఆఫ్ లైన్ విధానాల్లో కొద్దిపాటి లోపాలు ఉన్నాయి. కానీ ఆ లోపాలు సరిచేయమని అధికారులను ఆదేశించాం అని మంత్రి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలలో జేపీ సంస్థను అడ్డుపెట్టుకుని వైఎస్ఆర్ ప్రభుత్వం కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరిగింది అన్నారు.అయితే అన్ని ఇసుక ర్యాంపులలోని పది రోజులలో పూర్తిస్థాయిలో ఇసుక నిలువలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాము. వారం రోజులలో బిల్లులు పడవ కార్మికులకు చెల్లించాలని ఆదేశిస్తాం. రేపటి నుంచి డ్రమ్ములు.. ఆఫ్లైన్ ఇసుక అందించే విధంగా చర్యలు తీసుకుంటాం. అలాగే త్వరలో ఓపెన్ ర్యాంపులకు అనుమతులు వస్తాయి. ఇక ఉచిత ఇసుక విధానంలో అవకతవకలు ఉంటె అధికారుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు మంత్రి నిమ్మల.

# మూడు నెలలు అక్కడ ఉంటా : కిషన్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను తాను స్వీకరిస్తున్నానని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇందిరాపార్క్ వద్ద మూసీ ప్రాంతాల్లోని పేదల ఇళ్ల కూల్చివేతలను నిరసిస్తూ బీజేపీ అధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో ఆయన మాట్లాడుతూ... మూసీ పరీవాహక ప్రాంతంలో ఉంటున్న ప్రజల కోసం తాను అక్కడ ఉండేందుకు సిద్ధమేనన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతోందని, కానీ నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికీ శంకుస్థాపన చేయలేదన్నారు. కానీ దశాబ్దాలుగా నివసిస్తున్న వారి ఇళ్లను కూల్చివేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

## ఈ నెల 26న ఏపీ జీఎన్ఏ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నికలు

### - ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ (ఏపీ జీఎన్ఏ) ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈ నెల 26న అసోసియేషన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరగనుందని ఎన్టీఆర్ జిల్లా కోఆపరేటివ్ అధికారి, ఏపీ జీఎన్ఏ ఎన్నికల నిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.అసోసియేషన్ బైలాస్, ఏపీ సీఎస్ (ఆర్వోఎస్ఏ) నిబంధనలు-2001 ప్రకారం అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ఈ నెల 26వ తేదీ శనివారం విజయవాడ, ఎంజీరోడ్, రాఘవయ్య పార్కు సమీపంలోని కృష్ణా జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఉదయం ఏడు గంటలకు చేపట్టే రాష్ట్ర ఆఫీస్ బేరర్ల ఎన్నిక ప్రక్రియకు సంబంధించిన సమావేశానికి ఎన్నికైన జిల్లా యూనిట్ల ఆఫీస్ బేరర్లు హాజరుకావాలని శ్రీనివాసరెడ్డి సూచించారు. సంబంధిత జిల్లా ఎన్నికల అధికారి జారీచేసిన ఒరిజనల్ డిక్లరేషన్ ఫారం (ఫారం 12)తో పాటు ఫొటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని కోరారు.

## కాలువ బండ్లను సుందరి కరించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కలువ బండ్ లో ఉన్న వ్యర్థాలను తొలగించి అందమైన సుందర నందనవనంలో తయారు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్ వద్ద ఏలూరు కెనాల్ బండ్ ను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలించారు. ఏలూరు కాలువ ఇరువైపులున్న బండ్లలో ఆక్రమణలకు గురి కాకుండా ఫెన్సింగ్ వేసి, మొక్కలు నాటి సుందరీకరించమని అధికారులను ఆదేశించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకు కొరకు వాకింగ్ ట్రాక్, పాత్ వే, ప్లే ఐటమ్స్ పెట్టమని అధికారులను ఆదేశించారు. 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో చేపట్టిన ఈ పనులను త్వరతిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ పర్యటనలు సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 66 వార్డులో ( ఫ్రైడే డ్రై డే ) కార్యక్రమం

ప్రజాభూమి గాజువాక



శుభ్రత పరిశుభ్రత, అలాగే ప్రతి గడపగడపకు వెళ్లి అవగాహన, తడి చెత్త పై పొడి చెత్త పై, అలాగే వేస్ట్ గా ఉన్న కొన్ని సామిగ్రాలపై అవగాహన చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, శానిటేషన్ డిపార్ట్మెంట్, సచివాలయం సిబ్బంది, వార్డు ఎల్ఫైర్స్,వార్డు ఆర్ పీ లు, అలాగే కోటమి నాయకత్వం, వార్డు తెలుగుదేశం నాయకులు, మహమ్మద్ రఫీ, గోమాడ వాసు, స్వర్ణ పూడి సత్యనారాయణ, ఎండి మృతజ, గూడుపు సత్యనారాయణ, బుజ్జి, జనసేన, భాష, స్వర్ణపూడి రాం భాయ్, లక్ష్మణ, తదితర నాయకులు పాల్గొని అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్ళటం జరిగింది,ముఖ్యంగాహెల్త్ ఆఫీసర్ , ఉన్న సిబ్బంది చుట్టుపక్కల చెత్తాచెదారంతో తుప్పలతో పేర్కొన్న ప్రాంతాన్ని పరిశీలించడం కూడా జరిగింది.

## కేజీహెచ్ లేడీస్ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ భరత్.

ప్రజా భూమి గాజువాక:



విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) మెడికల్ కాలేజీ లేడీస్ హాస్టల్‌ను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మరియు విశాఖపట్నం ఎంపీ భరత్ పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న వారు హాస్టల్ వసతులు, భద్రతా అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్శనలో కలెక్టర్, విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ, గతంలో కేజీహెచ్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొంటూ, హాస్టల్స్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు పెద్ద ఎత్తున జరుగుతోందని వెల్లడించారు.

## జిల్లా ఇన్చార్జ్ మంత్రి బాల వీరాంజనేయులుతో జిల్లా విస్తృతస్థాయి సమావేశం

ప్రజా భూమి గాజువాక:



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి బాల వీరాంజనేయులు తో జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు యంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజవర్గ ఇన్చార్జిలు, రాష్ట్ర నాయకులు, కార్పొరేటర్లు, జిల్లా కార్యవర్గం, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్సులు, క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి స్వాగతం పలకడం జరిగింది

## ఏపీలో ఉచిత సిలిండర్ బుకింగ్స్ ఎప్పుడంటే?

ప్రజా భూమి గాజువాక



ఏపీలో ఈనెల 31 నుంచి ఉచిత సిలిండర్ పథకం ప్రారంభం కానుంది. దానికి 3,4 రోజుల ముందు బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. ఈనెల 31 నుంచి 2025 మార్చ్ నెలాఖరులోపు ఒక సిలిండర్ తీసుకోవచ్చు.ఆ తర్వాత 2025 ఏప్రిల్ 1 నుంచి జూలై నెలాఖరు వరకు మొదటిది, ఆగష్టు 1 నుంచి నవంబర్ లాస్ట్ వరకు రెండోది, డిసెంబర్ 1 నుంచి 2026 మార్చ్ నెలాఖరు నాటికి మూడో సిలిండర్ ఇస్తారు. డెలివరీ సమయంలో డబ్బులు చెల్లిస్తే 48గంటల్లో ఖాతాల్లో ప్రభుత్వం ఆసొమ్మును జమ చేస్తుంది.

## పిఠాపురంలో జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ పిఠాపురం కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈ రోజు జరిగిన మినీ జాబ్ మేళాలో మూడు కంపెనీలు 1. విజయ వర్మ %ు% కో 2. డైకిన్ 3. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ పాల్గొన్నాయి. మొత్తం 93 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనడం జరిగింది. అందులో 28 మంది ఉద్యోగ అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపాల్ సంజీవరావు , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్ , స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్యామ్ , కంపెనీ హెచ్ఆర్లు, స్కిల్ అప్ కోఆర్డినేటర్ రేవతి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## 1,80,098 మంది బాధితులకు రూ. 296.82 కోట్లు జమ- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని.. 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో రూ. 296.82 కోట్లు నేరుగా ఖాతాల్లో జమచేసినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.గత సెప్టెంబర్‌లో సంభవించిన వరదలతో జిల్లాలో 179 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని ప్రజలు ఇబ్బందిపడ్డారని.. బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నష్ట గణన చేపట్టి, బాధితుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమచేసినట్లు తెలిపారు. ఇళ్లు, ఎంఎస్ఎంఈ, వాహనాలు, వ్యవసాయం, పశు సంవర్థక, మత్స్య, చేనేత, ఉద్యానవన తదితరాల నష్టాలకు సంబంధించి శుక్రవారం నాటికి 1,80,098 మంది బాధితుల ఖాతాల్లో డీబీటీ ద్వారా రూ. 296.82 కోట్లు జమచేసినట్లు వివరించారు. లబ్ధిదారుల జాబితాలను సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని.. ఆపై అదనంగా ప్రజల నుంచి కలెక్టరేట్‌లో స్వీకరించిన దరఖాస్తులను పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)లో నమోదుచేసి, పరిశీలించినట్లు తెలిపారు. ఇలా నమోదుచేసిన 2,954 దరఖాస్తులను క్షుణ్నంగా పరిశీలించి, అర్హులైన బాధితులకు సంబంధించి ఆధార్‌తో అనుసంధానించిన బ్యాంకు ఖాతాల్లో సాయం జమచేసినట్లు వెల్లడించారు. 256 దరఖాస్తులకు సంబంధించిన డేటా అందుబాటులో లేనందున, నగదు జమకాలేదని.. వీటి వివరాలను కూడా తీసుకొని, సాయాన్ని జమచేయడం జరుగుతుందని నిధి మీనా వివరించారు. సాయం అందకుండా ఏ ఒక్క బాధిత కుటుంబం మిగిలిపోకూడదనే ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో జిల్లా అధికార యంత్రాంగం కృషిచేసి, సాయం అందించినట్లు తెలిపారు.

## పెండింగ్ బీమా క్లైయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలి

### - బాధితులకు సాయమందించడంలో బీమా కంపెనీల కృషి ప్రశంసనీయం.

### - రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



వరద ప్రభావిత ప్రాంత ప్రజల వాహనాలు, వివిధ ఆస్తి నష్టాలకు సంబంధించి బీమా క్లైయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థల కృషి ప్రశంసనీయమని.. ఇంకా పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని బీమా సంస్థలకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా సూచించారు.శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియా.. రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హాతో కలిసి బీమా సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. బీమా సంస్థల వారీగా నమోదైన క్లైయిమ్‌లు, పరిష్కరించిన క్లైయిమ్‌లు, పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌లపై చర్చించారు. 12,632 మోటార్ వాహనాల క్లైయిమ్‌లు, 2,794 ఆస్తుల క్లైయిమ్‌లతో కలిపి మొత్తం 15,426 క్లైయిమ్‌లు నమోదు కాగా 605 ఉపసంహరణ, 325 తిరస్కరణకు గురైన క్లైయిమ్‌లు పోనూ 14,496 నికర క్లైయిమ్‌ల్లో ఆన్ అకౌంట్, అండర్ ఆక్షన్‌తో సహా 97.16 శాతం మేర సెటిల్‌మెంట్ చేయడం జరిగిందని రవాణా శాఖ అధికారులు వివరించారు. రూ. 136.52 కోట్ల మేర చెల్లింపులు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌పీ సిసోడియా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి బీమా క్లైయిమ్‌ల పరిష్కారంపై మొదట్నుంచీ ప్రత్యేకంగా దృష్టిసారించారని.. క్లైయిమ్‌ల పరిష్కారంలో బీమా సంస్థలు మెరుగైన పనితీరు కనబరచాయని, ఇదే స్ఫూర్తితో పెండింగ్‌లో ఉన్న ద్విచక్ర, త్రిచక్ర, ప్రైవేటు కారు, ట్యాక్సీ, వాణిజ్య వాహనాలతో పాటు కుటుంబాలు, దుకాణదారులు, ఎస్ఎంఈ, ఎంఎస్ఎంఈ ఆస్తుల నష్టాలకు సంబంధించిన క్లైయిమ్‌లను కూడా త్వరిగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ డీటీసీ సీహెచ్ మోహన్, డీటీసీ (ఐటీ) ఎం.పురేంద్ర, బీమా కంపెనీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## అనధికార ఆక్రమణలను తొలగించండి

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ




అనధికార ఆక్రమణలను తొలగించేందుకు ప్రతి ఒక్క సెక్రటరీ దగ్గర మాస్టర్ ప్లాన్ ఖచ్చితంగా ఉండాలని, మున్సిపల్ మరియు ప్రభుత్వ స్థలాలను సంరక్షించుకోవాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో, నూతన భవనం లో గల సమావేశంలో ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం లో అన్నారు.. అనధికార ఆక్రమణలను అడ్డుకోవాలని కమిషనర్ అన్నారు. అనధికార బ్యానర్లు, హోర్డింగ్ లు ఎక్కడా లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికార ఓటింగ్లకు ఖచ్చితంగా స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికెట్ చూసుకోవాలని. అనధికార ఆక్రమణలు, అనధికార కట్టడాలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ అన్నారు. సెక్రటరీ సిబ్బంది అందరూ ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేయాలని, సచివాలయం పరిధిలో ఉన్న ఏ సమస్య అయినా సమన్వయంతో త్వరగా పరిష్కరించగలరని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్,డిసిపి చంద్రబోస్, ఏసీపీ మోహన్ బాబు, ప్లానింగ్ సిబ్బంది, సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు, పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - శాసనసభ్యులు రోషన్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట

ప్రజా ప్రతినిదులు,అధికారులు ప్రజలకు సేవ చేయాలి అనే లక్ష్యంతోనే పని చేయాలి కానీ వ్యక్తిగత స్వలాభల కోసం పని చేయకూడదు అని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ.రోషన్ కుమార్ అన్నారు.శుక్రవారం స్థానిక టి.వి.ఆర్ చినరాజప్ప ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రజలతో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నానని దీనికి అధికారులందరు సమిష్టిగా పనిచేసి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మొత్తం 955 అర్జీలను ఎమ్మెల్యేకి అందజేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషిచేసిన మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణను ఎంఎల్ఏ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, కోనేరు వెంకట సుబ్బారావు, తూతా లక్ష్మణరావు, మద్దిపోటి.నాగేశ్వరరావు ,జుజ్జూరి బాబ్జి, సర్పంచులు,ఎమ్మార్వో ఎలీషా, ఎంపీడీవో సరళ కుమారి, ఎస్సై చెన్నారావు వివిధ శాఖల అధికారులు సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు..

## డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫ్యూచర్ -2024 సైన్స్ స్కేర్, ఎగ్జిబిషన్ ను ప్రారంభించినజిల్లా కలెక్టర్ షణ్మోహన్..

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకు సంబంధించి శుక్రవారం పిఠాపురం జగ్గయ్యపేట అంబేద్కర్ గురుకుల పాఠశాలో నిర్వహిస్తున్న ఫ్యూచర్ -2024 సైన్స్ స్కేర్, ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. అంబేద్కర్ గురుకుల పాఠశాల అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలుత పాఠశాల ఆవరణంలో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గురుకుల పాఠశాల సమన్వయ అధికారి జి.వెంకట రావు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసు వినిల్ కుమార్, పిఠాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బీవీ.వెంకట త్రివేణి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి

### మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పరుపుల సత్యప్రభ ఆదేశానుసారం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల యందు మంచినీటి సౌకర్యంపై ప్రత్యేక ప్రణాళికలు చేపట్టారు.

దీనిలో భాగంగా యర్రవరం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా 5 అంగన్వాడి కేంద్రాలలో ఒక్కొక్కటి 17000 రూపాయల నిధులతో అంగన్వాడీలో ఉండే విద్యార్థులకు త్రాగినీరు తదితర అవసరాలపై వాటర్ ట్యాంకులను నిర్మించారు. నూతనంగా నిర్మించిన ఈ వాటర్ ట్యాంకులను యం. పి డి. ఓ. కే. వీ. సూర్యనారాయణ స్థానిక సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, టిడిపి నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకరావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభోత్సవం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం ఎంత ముఖ్యమో త్రాగునీరు పై కూడా అంతే శ్రద్ధ వహించి చిన్నారులు ఆరోగ్యం పట్ల అనునిత్యం శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడి సిబ్బందికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ వి సాయి శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వర్మ, ఎన్డీఏ కూటమి నాయకులు గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని, బండారు సూరిబాబు, కూరాకుల రాజా, పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు

ప్రజాభూమి


## సీసీ రోడ్లకు శంకుస్థాపనలు శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం టి.గంగన్నగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో పల్లె పండుగ పంచా యతీ వారోత్సవాల సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్ డి ఈ సీతయ్య గ్రామ సర్పంచ్ నూతన సీసీ రోడ్ల కార్యక్ర మంలో భాగంగా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.పంచాయతీలో ఉన్న పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించి తీర్మానించడం జరిగింది.దిబ్బగూడెంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే సొంత నిధులతో నిర్మిస్తానని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఎన్నడూ లేని విధంగా జీలుగుమిల్లి మండలానికి ఆరు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన ఆయన చెప్పారు .గ్రామస్తుల నుండి పలు సమస్యలు వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పసుపులేటి రాము,మండల కార్యదర్శి కొమరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## సొంతంగా ఆకుకూరలు పంటలు వేస్తున్న విద్యార్థులు
### ఉన్నత పోషకాలుతో కూడిన మధ్యాహ్నం భోజనం
### రావికంపాడు భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు కృషితో..

ప్రజాభూమి, కామవరపుకోట




ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని రావికంపాడు నందు ఆర్గానిక్ కూరగాయలు, ఆకుకూరలతో సంపూర్ణ పోషకాల విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెట్టుటలో రావికంపాడు ఉన్నత పాఠశాల ఆదర్శంగా నిలుస్తున్నది. మహాత్మ జ్యోతి రావ్ పూలే భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్కాట్ మాస్టర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతీ రోజు కూర తోటలకు నీరు పెడుతూ ఆకుకూరలుగా తోటకూర, గోంగూర,చెంచలికూర,పుదీనా, పాలకూర,కూరగాయలుగా బెండ, వంగ, గోరుచిక్కుడు, టమోటా,బీరకాయలు పచ్చిమిర్చి, సొంతంగా పెంచుతున్నారు.పండ్లు మొక్కలుగా బంగినపల్లి, పునాసా, పెద్ద రసాలు, చిన్న రసాలు, కలెక్టర్, పంచదార కలశం, సపోటా, దానిమ్మ, అరటి మొక్కలు పెంచుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ ఉమ్మడి భీమరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇంటివద్ద కూడా తోటకూరలు పెంచుకోవాలని మంచి పోషకాలతో కూడినవి తినాలని ప్రోత్సహిస్తున్నారు. చైర్మన్ బేతిన శ్రీను, సర్పంచ్ వేముల నాగేశ్వరరావు యమ్.పిటిసి అంజిరెడ్డి, ప్రసాద్ రెడ్డి ,గ్రామ పెద్దలు విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నారు.

## బొర్రంపాలెంలో పశుగణన ప్రక్రియ కార్యక్రమం ప్రారంభం

ప్రజాభూమి,టి.నరసాపురం.



భారత దేశ వ్యాప్తంగా ఈ రోజు నుంచి పశువుల వివరాల సేకరణలో భాగంగా మండలంలోని బొర్రంపాలెంలో శు క్రవారం ప్రారంభించారు దీనిలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పశువుల వివరాలను సేకరిస్తారు. దేశ జనాభాకు అనుగుణంగా పశువుల వివరాలు సేకరించి పాల దిగుబడి సరిపోతుందా లేదా చూడడం, గుడ్ల ఉత్పత్తి సరిపోతుందా తదితర అంశాలను గురించి సరిపోల్చుకోవడం. పశువుల వివరాలు సేకరించి న తరువాత పశు వైద్య సిబ్బందిని నియమించడం, మందులు సమీకరించుకోవడం మొదలైన అనేక అంశాలు గురించి ఈ పశు గణన ప్రక్రియ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బొర్రంపాలెం వైద్యాధికారి ప్రశాంతి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ఏపీ ఎన్ జి వి ఎఫ్ చైర్మన్ ఎమ్. గణేశ్ , మరియు సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా గండబోయిన వెంకటరావు, నాగేంద్రరావు (శ్రీను),వెదుళ్ళ నాగేశ్వరరావు, శివంగుల సత్యనారాయణ, కంపసాటి రమేష్, షేక్ హిమం తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారుల ఒత్తిడితో వ్యక్తి ఆత్మహత్యాయత్నం.





ప్రజాభూమి, కామవరపుకోట

కూటమి ప్రభుత్వ నాయకుల ఒత్తిళ్ళతో మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులే టార్గెట్ గా ఎక్సైజ్ అధికారులు అక్రమ కేసులు పెట్టి విచారణ పేరుతో స్టేషన్కు తీసుకువెళ్లి కొట్టి భయభ్రాంతులకు గురిచేసేలా వ్యవహరిస్తున్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయంలో దశల వారీగా మద్యాన్ని తగ్గించాలని ఉద్దేశంతో గ్రామాలలో మధ్య అమ్మకాలకు ఎక్కడా తావు ఇవ్వలేదు. కానీ కూటమీ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు.మండలంలో ప్రభుత్వం నుండి ఏ విధమైన అనుమతి లేకుండా మద్యం షాప్ యజమానులు లక్ష నుండి రెండు లక్షల వరకు వసూలు చేసి తెలుగుదేశం పార్టీ వారికి బెల్ట్ షాపులు కట్టబెట్టి గ్రామాలలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ వారి ఒత్తిడితో చింతలపూడి ఎక్సైజ్ సీఐ అశోక్ ఆధ్వర్యంలో గురువారం మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ చెందినవారే టార్గెట్ గా దాడులు నిర్వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందినవారు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోకుండా, ఈ దాడులలో వైయస్ఆర్సీపీ పార్టీ వారే టార్గెట్గా తడికలపూడి కి చెందిన అందుగుల రత్నారావును, కళ్ళచెరువు, కే.ఎస్ రామవరం, జీలకర్రగూడెంనికి చెందిన మొత్తం నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి చింతలపూడి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదే రోజు రాత్రి సీఐ అశోక్ ఈ నలుగురిని బూతులు తిడుతూ, విశిక్షణ రహితంగా కొట్టి ఫోటోలు తీసి తెలుగుదేశం పార్టీ ప్రోద్బలం తో వాట్సాప్ గ్రూపుల్లో పెట్టాడనీ ఆరోపిస్తూ దానితో మనస్థాపానికి గురైన బాధితుడు తడికలపూడి కి చెందిన అందుగుల రత్నరావు అనే వ్యక్తి అదే రోజు రాత్రి కూల్ డ్రింక్ లో పురుగుల మందు పోసుకుని, త్రాగుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్ గా మారింది. గమనించిన బంధువులు రత్నరావును, ముందుగా భీమడోలు ప్రైవేట్ ఆస్పత్రిక తరలించగా పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ లక్ష్యంగా ఇలాంటి దాడులను కూటమి ప్రభుత్వ నాయకులు ఆపాలని మండల జడ్పిటిసి కడిమి రమేష్, పలువురు వైయస్సార్సీపి నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## లింగపాలెం మండలం, కొత్తపల్లికి వరాల జల్లు కురిపించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజా భూమి, ఏలూరు



చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని లింగపాలెం మండలం, కొత్తపల్లి గ్రామానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వరాల జల్లు కురిపించారు. కొత్తపల్లిలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుక్రవారం పర్యటించారు. కొత్తపల్లి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరిగిన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు, అధికారులు, కూటమి నాయకులు ఎంపీ కి ఘన స్వాగతం పలికారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి, ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికు ప్రజలు రహదారులను అభివృద్ధి చేయాలని, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యలు సావధానంగా పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తపల్లి గ్రామంలో రహదారుల అభివృద్ధికి, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. కొత్తపల్లి గ్రామంలో అటవీ భూములు సాగు చేసుకుంటున్న పేదలను ఇబ్బందులకు గురి చేయవద్దని, నిబంధనలకు లోబడి వ్యవహరించాలని అటవీ శాఖ డీఎఫ్ఓ, రేంజ్ అధికారికి ఫోన్ చేసి తెలియజేశారు. కొత్తపల్లి గ్రామ పర్యటన సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వరాల జల్లు కురిపించడంతో గ్రామస్తులు హర్షాతిరేకాల ద్వారా తమ ఆనందం వ్యక్తం చేశారు. అడిగిన వెంటనే స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రంగాపురం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి: ప్రభుత్వ విద్యాసంస్థల శానిటేషన్ సిబ్బంది

ప్రజాభూమి,బుట్టాయిగూడెం .




ప్రభుత్వం తమకు చెల్లించవలసిన మూడు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ కోరారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్( సిఐటియు ) ఆధ్వర్యంలో శుక్రవారం బుట్టాయిగూడెం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద శానిటేషన్ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా ఏడి షరీఫ్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగాసిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీన ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 413 ప్రకారం స్కూల్ శానిటేషన్ వర్కర్స్ , నైట్ వాచ్ మెన్ వేతనాల కోసం రూ.6,435.40 లక్షలు మరియు టాయిలెట్ ల నిర్వహణ కోసం రూ.2352.03 లక్షల ర చేసినట్లు తెలుస్తుందన్నారు. కానీ జులై, ఆగస్టు,సెప్టెంబర్ వరకు స్కూల్ ఆయాలకు మూడు కోట్ల నలభై ఐదు లక్షల రూపాయల రావాల్సి ఉందని, వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి 300 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని పునః పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థుల ఎక్కువ మంది ఉండడం వల్ల పని భారం పెరిగిందని అన్నారు. 50 మంది విద్యార్థులకు ఒక ఆయన నియమించాలని, వీరికి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆయాలకు ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనం చెల్లించాలని, గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్, శానిటేషన్ పరికరాలు, గ్లౌజులు మాస్కులు, సానిటేషన్, ఫినాయిల్, చీపుర్లు మొదలగునవి ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. శానిటేషన్ వర్కర్లందర్నీ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, సెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట లక్ష్మి, రత్నకుమారి, నాగమణి, మంగ, సంధ్య, సోమలమ్మ, రామలక్ష్మి, గంగాదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం - ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

### ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

ప్రజాభూమి, ఏలూరు



సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యపడుతుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలోని నిడమర్రు మండలం చిన్న నింద్రకొలను నుంచి తోకలపల్లి గ్రామం వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ: ఒక కోటి వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, ఇతరత్రా అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితలందరికి న్యాయం చేస్తాం.. ఎంఎల్ఏ చిర్రి బాలరాజు..

ప్రజాభూమి, వేలేరుపాడు.



పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ముంపుకు గురవుతున్న నిర్వసితులందరికి కూటమి ప్రభుత్వంలో తగిన న్యాయం జరుగుతుందని,ఎవ్వరూ ఎటువంటి అపోహలకు గురి కావద్దని పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు అన్నారు. వేలేరుపాడు మండలం జగన్నాధపురం కు చెందిన 140 మంది నిర్వాసితుల పేర్లు గల్లంతయినట్లు సోషల్ మీడియా, సాక్షి దినపత్రికలో వచ్చిన వార్తలపై వేలేరుపాడు జనసేన నాయకులు స్పందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గణేశుల ఆదినారాయణ నివాసంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదినారాయణ మాట్లాడుతూ వేలేరుపాడు మండలం జగన్నాధపురంకు చెందిన 140 మంది నిర్వాసితుల పేర్లు ఇంటి విలువలు తొలగించినట్లు, కూటమి ప్రభుత్వం అన్యాయం చేశారని ప్రచురితం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పోలవరం నియోజక వర్గం కూడా ప్రధాన కారణం అన్నారు. ప్రతి నిర్వసితుడికి కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని, ఎవ్వరూ.... ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని హామీ ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వం నిర్వాసితులను మోసం చేసిందని, కాబట్టే ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల తీవ్ర ఆగ్రహానికి గురై, కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా పార్టీ కరపత్రిక సాక్షిలో తప్పుడు వార్తలు ప్రచురిస్తుందని విమర్శించారు. 2022-23 సంవత్సరంలో వేలేరుపాడులో సర్వే చేసింది వైసీపీ ప్రభుత్వమేనని వారికి గుర్తు చేశారు. ఇదే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే అయిన చిర్రి బాలరాజుకి ఫోన్లో సమాచారం అందించగా, సమాచారం తెలుసుకున్న బాలరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, ,ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది అని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆర్ అండ్ ఆర్ కమీషర్ ను కలిసి వారి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని అన్నారు. ఈ సమావేశంలో జనసేన మండల నాయకులు మెచినేని సంజయ్, క్రాంతి,మోహన్,భాను,సుధాకర్,శివరామ్,కళ్యాణ్,వంశి, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ములగలంపల్లి లైన్మెన్ హఠాను మరణం

ప్రజా భూమి, జీలుగుమిల్లి

ములకలపల్లి గ్రామంలో గత మూడు సంవత్సరాల నుంచి కరెంటు లైన్ మెన్ గా పనిచేస్తున్న కలిదిండి వెంకట సత్తిరాజు హఠాని మరణం చెందినట్లు సిబ్బంది తెలిపారు. ఇటీవల అస్వస్థకు గురైన మృతుడిని ఆరోగ్యం పరీక్షించుకునే నిమిత్తం హైదరాబాద్ వెళ్లారని హైదరాబాదులో వైద్యం చేస్తూ ఉండగా వికటించి మృతి చెందినట్లు చెప్పారు. లైన్మెన్ మృతి పట్ల గ్రామస్తులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నేడు హైదరాబాదు నుండి నేరుగా స్వస్థలమైన కామవరపుకోటకు పార్థ దేహాన్ని తరలించిన ఉన్నట్లు సిబ్బంది చెప్పారు.

## ఏ.పీ లో ఏరులై పారుతున్న మద్యం: ఛిద్రం అవుతున్న పేద కుటుంబాలు

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి, రాజానగరం



సమాజాన్ని నాశనం చేస్తున్న మద్యాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ వలన రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు వద్ద, స్కూళ్లు, ఆస్పత్రులు, రోడ్డు పక్కల ఎక్కడబడితే అక్కడ అమ్మకాలను విచ్చలవిడిగా అమ్ముతున్నారన్నారు. బెల్టు షాపులు విపరీతంగా పెరిగి పోయాయి అన్నారు. మద్యపానాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి, విచ్చలవిడిగా రేట్లు పెంచి, సొంత బ్రాండ్ ను అమ్మిన గత ప్రభుత్వాన్ని విమర్శించి, అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీ ని తీసుకొచ్చి సమాజం మరింత నాశనం అవ్వడానికి కారకులవుతున్నారని విమర్శించారు. టెండర్ల పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. తక్షణం ఆంధ్రప్రదేశ్ లో మద్యపానాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణం అమలు చేయాలని, పెరిగిన నిత్యవసర సరుకులు ధరలు తగ్గించి, ప్రజలపై భారాలు తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు రాయుడు కన్నబాబు, ముసలి బాబు, భూషణం, సత్తిబాబు, దాకే సత్తిబాబు, తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాభూమి



## తుని నియోజకవర్గంలో భూగర్బజలాల పరిరక్షణకు 5వేల ఇంకుడు గుంతలు

### 3 కోట్ల ఎన్ఆర్జీఎస్ నిధులు విడుదల ఎమ్మెల్యే యనమల దివ్య వెల్లడి



ప్రజా భూమి తుని

భూగర్భ జలాలు అడుగంటకుండా ప్రతి ఒక్కరు పరిరక్షించవలసిన అవసరం ఉందని తుని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. పథకం ఏదైనా ప్రజాహితంగా ఉండాలన్న సంకల్పంతో ఉన్న ఎమ్మెల్యే ఆదిశగా ప్రణాళికలు రచయించి నిధులు మంజూరు చేయిస్తున్నారు ఇందులో భాగంగా ఇంకుడు గుంతలు ఆవశ్యకతను గుర్తించిన ఎమ్మెల్యే యనమల దివ్య నియోజకవర్గంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకోసం ఎన్ఆర్జీఎస్ నిధులు కేటాయించాలని నిర్ణయిం చిన ఆమెనియోజకవర్గానికి 5వేల ఇంకుడు గుంతలు మంజూరు చేయించారు. ఇందు కోసం మూడు కోట్లు రూపాయలు మంజూరు చేసామని ఎమ్మెల్యే యనమల దివ్య చెప్పారు. తొండంగి మండలానికి రెండువేలు, తుని మండలానికి రెండువేలు, కోటనందూరు మండలానికి వెయ్యి చొప్పున ఇంకుడు గుంతలు మంజూరు చేస్తామని,ఒక్కొక్క ఇంకుడు గుంతకు ఆరు వేలు అందజేస్తామన్నారు. ఇళ్ళ వద్ద వేస్ట్ వాటర్ వృద్ధాకాకుండా ఇంకుడుగుంతల ద్వారా భూగర్భజలాలు పరిరక్షించే వచ్చునిఎమ్మెల్యే తెలిపారు

## విద్యుత్ మరమ్మతులకు పదిలక్షలు మంజూరు

### తుని ఎమ్మెల్యే యనమల దివ్య వెల్లడి



ప్రజా భూమి తుని

భారీ వర్షాలకు తొండంగి మండలంలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునర్నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు అయినట్లు తుని ఎమ్మెల్యే యనమల దివ్య తెలిపారు. గత నెలలో సంబంధించిన తుఫాన్ ప్రభావం వల్ల విద్యుత్ స్థంబాలు దెబ్బ తిన్నాయి. అలాగే ఇతర పరికరాలు దెబ్బతిన్నాయి. ఈనేపథ్యంలో పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యనమల దివ్య పదిలక్షలు మంజూరు చేయించారు. ఇందులో గడ్డి పేటకు 2,61,416 రూపాయలు,గొర్సపాలెంలో 2,37,872 రూపాయలు విద్యుత్ స్థంబాలకు ఇతర వ్యవస్థల పునర్నిర్మాణానికి మరో2,99,222 రూపాయలు విడుదల అయ్యాయని ఆమె తెలిపారు

## భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడిగా పాలచర్ల నాగేంద్ర చౌదరి





ప్రజా భూమి జగ్గంపేట

భారతీయ సంస్కృతి సాంప్రదాయం తెలియజేయాలని ఉద్దేశంతో భారతదేశంలో గల స్వామీజీలు, పీఠాధిపతులు, ప్రముఖులు, పెద్దలు స్థాపించిన భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా పాలచర్ల నాగేంద్ర చౌదరిని (రుచి హెూటల్) నియమించారు. రాజమండ్రిలో జరిగిన సమావేశంలో ఆయనను భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ సంస్థ నన్ను జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సనాతన ధర్మాన్ని కాపాడి భారతీయ ధర్మ పరిషత్ సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ ముఖ్యంగా గోసంరక్షణ కోసం గోవులను రక్షించి ప్రజలందరూ ధర్మ మార్గంలో నడిచే విధంగా సనాతన ధర్మం పాటించాలని ఇదే ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని మతమార్పిడిలను ప్రోత్సహించకుండా హిందూ ధర్మాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు గోవులను పూజించి రక్షించుకునే విధంగా చర్యలు చేపడతామని నాకు ఈ పదవి ఇచ్చిన గురువులు అందరికీ పాదాభివందనం తెలియజేసుకుంటున్నానని నాగేంద్ర చౌదరి అన్నారు. మాతోపాటు సనాతన ధర్మం కోసం గోవులను రక్షించేందుకు పోరాడేవారు మా సంస్థలో చేరి సనాతన ధర్మం కోసం పోరాడవచ్చు మా సంస్థలో చేరే వారు నన్ను సంప్రదించండి నా ఫోన్ నెంబర్ 8142063333 కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు మీ నాగేంద్ర చౌదరి

## 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని జగ్గంపేట పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ కె తాతయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ పోస్టర్ ఆవిష్కరించి పశు గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీ తాతయ్య మాట్లాడుతూ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఉన్న పశు వులను గుర్తించడానికి ఈనెల 25 నుండి ఫిబ్రవరి 28 వరకు పశుగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదగా ప్రారంభించామని మీ ఇంటికి వచ్చే విషయ సేకరణ అధికారులకు మీ పశువుల సమగ్ర సమాచారం అందించి తద్వారా పశుగణన రంగ పథకాల రూపకల్పన సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, గండేపల్లి పశు వైద్యశాల డాక్టర్ ఏ సుప్రియ, మురారి పశు వైద్యశాల డాక్టర్ ప్రగడ శ్రీనివాస్, నాయకంపల్లి పశువైద్యశాల డాక్టర్ మండపాక శ్యాం ప్రసాద్, కాట్రావులపల్లి పశు వైద్యశాల డాక్టర్ సిహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ దుర్గమ్మ అమ్మవారి గుడి వద్ద భారీ అన్న సంతర్పణ.

### స్వయంగా వడ్డన చేసి దాతృత్వాన్ని చాటుకున్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు.



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ లోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వెలసి ఉన్న దుర్గమ్మ గుడి వద్ద శుక్రవారం మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం భారీగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు అన్న సంతర్పణకు 200 కే.జిల బిర్యాని రైస్, వంట ఆయిల్ వితరణగా అందచేశారు. అంతే కాకుండా ఆయనే స్వయం గాఅన్న సంతర్పణ కార్యక్రమంకి విచ్చేసిన భక్తులకు స్వయంగా వడ్డించి దాతృత్వాన్ని చాటుకున్నారు.

## జె.అన్నవరంలో ఉన్న ప్రభుత్వం గయ్యాళి భూమి 26 ఎకరాలని పేదలకు పంచాలి

### సిపిఐ ఎం ఎల్ వినోద్ మిస్త్రా పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వర రావు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం జె. అన్నవరం లో ఉన్న వలస భూస్వామి యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ భూమిని 26 ఎకరాలు మండల తాసిల్దార్ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశాలు పై ఏలేశ్వరం సర్వేళ్లు వచ్చి శుక్రవారం భూమిని సర్వే చేసారు . ప్రభుత్వ భూమి ని పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రాపార్టీ నాయకత్వంలో ఎప్పటి నుండో ఉద్యమం కొన సాగుతున్నది.జె. అన్నవరం గ్రామంలో విజయవాడకు చెందిన వలస భూస్వామి యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి. కొంత జిరాయితీ భూమిని కొనుగోలు చేసుకుని దానికి చేరి ఉన్న సర్వేనెంబర్ 242-243ు244-245-ల లోఈ 26 ఎకరాలు ప్రభుత్వ భూమి (గయ్యాళిని) ఆక్రమించి ఒక నవోదయ సంస్థ అనే పేరు పై రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వం న్ని మోసం చేసి ప్రభుత్వం అధికారులను నమ్మించి మొత్తం భూమిని తన కుటుంబ సభ్యులకు పేర్లతో రిజిస్టర్ చేయించుకుని తన ఇంటిలో సభ్యులు పేర్లతోనే రెండుసార్లు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేసుకుని భూమిపై ఎవరు ఎటువంటి ఇబ్బందులు పెట్టకుండా ఒక ఆర్డర్ తెచ్చుకుని ప్రభుత్వ భూమిని మోసం చేసి, తప్పుడు గా రిజిస్ట్రేషన్ చేయించుకుని. అనుభవిస్తున్న యార్లగడ్డ సత్యనారాయణ చౌదరి పై తగు చర్యలు తీసుకుని తక్షణం ఆ భూమిని పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు డిమాండ్ చేశారు. తక్షణం అతని దగ్గర ఉన్న కోర్టు ఆర్డర్ ని రద్దు చేయించి రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ రద్దు చేయించి ఇంత వరకు అనుభవించిన సొమ్మును రికవరీ చేయించి పేదలకు అతని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని. పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే. అన్నవరం గ్రామ పేద ప్రజలు సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ కోసిరెడ్డి గణేశ్వరరావు గిరిజన హక్కుల కమిటీ రాష్ట్ర నాయకులు ఆనందపాల్ రెడ్డి. జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడిశెట్టి వీరబాబు. గిరిజన సంఘం జిల్లా నాయకులు స్వాముల కొసల. వ్యవసాయ కూలీ సంఘం నాయకులు వల్లి కొండయ్య. పాక వెంకటలక్ష్మి మిరప లక్ష్మి.పాకా లోవ బాబు మేక అప్పారావు గుడాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జన నివాసాల మధ్య బ్రాందీ షాపు పెట్ట వద్దు

### - మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



జన నివాసాల మధ్య బ్రాందీ షాప్ పెట్టవద్దని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్. సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, శుక్రవారం మధ్యాహ్నం ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం నగర పంచాయతీలో తోటవీధి 12 వ వార్డులో నివాసాల మధ్యలో ఉన్న బ్రాందీ షాపు తొలగించాలని మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ స్థానిక మహిళల, ప్రజలు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎన్. సూర్యనారాయణ మాట్లాడుతూ గతంలో మద్యం షాపులు ఊరు బయట ఉండేవని ఇప్పుడు ప్రభుత్వం మద్యాన్ని ఆదాయం వనరుగా చూస్తూ విచ్చలవిడి అమ్మకాలకు నివాసాల మధ్యలో ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల చుట్టుపక్కల ఉన్నవారికి ముఖ్యంగా మహిళలు ఆ షాపుల మధ్య నుండి వెళ్లడానికి చాలా ఇబ్బందులు గురవు ఓతరన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి షాపులు ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. సింహాచలం స్థానిక మహిళలు ప్రజలు జామి ఆదినారాయణ, జామి ధనలక్ష్మి ,సిరిపురపు కుమారి, ఇంజరపు కృపావతి, బ్రహ్మం, సుబ్బా లక్ష్మి, అమ్మాజీ, గోవిందమ్మ, గంగారత్నం, అమ్మరాజు పాల్గొన్నారు

## ఏలేశ్వరం లో వసతి గృహాలు సందర్శించినప్రత్తిపాడు కోర్టు ఇంచార్జి సివిల్ జడ్జి బులెమ్మ.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం, పట్టణంలో బీసీ బాలికల , కళాశాల వసతి గృహం, బాలుర వసతి గృహాలను ప్రత్తిపాడు కోర్ట్ ఇంఛార్జి సివిల్ జడ్జి బులెమ్మ శుక్రవారం సందర్శించారు. ఆమెతో పాటు ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ రాష్ట్ర నాయకులు బుగతా శివ ప్రత్తిపాడు బార్ సెక్రటరీ బొంగులూరి మధుబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బులెమ్మ మాట్లాడుతూ త్రాగునీరు, వంట శాల, గదులు సందర్శించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం, విద్యార్థులకు సకల సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్స్ కి ఆదేశించారు. రికార్డులు, బియ్యం, హాజరు పట్టీలు పరిశీలించారు. విద్యార్థుల ను విద్య , వసతిపై వివరాలు ఆగిడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళుతున్న పంచాయతీ కార్యదర్శి రామిశెట్టి వీర్రాజుని సన్మానించిన దోమాల గంగాధర్

ప్రజా భూమి కిర్లంపూడి



కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా ఇప్పటివరకు ఉత్తమ సేవలందించిన రామిశెట్టి వీర్రాజు సాధారణ బదిలీల్లో భాగంగా ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఆయన సేవలను గుర్తిస్తూ వేలంక గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దోమాల గంగాధర్ వేలంక సచివాలయంలో శు క్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడబాల శ్రీను,దేవర దావీదు,శెట్టి నాగేశ్వరరావు,అత్తిలి రాంబాబు,గండే కాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా కేంటిన్ లో తుని ఎమ్మెల్యే అకస్మిక తనిఖీ , కేంటిన్ నిర్వహణపై సంతృప్తి

ప్రజా భూమి తుని



ఆహా..ఏమి రుచి.. నోరూరించే పసందైన వంటకాలు..అన్నదాత సుఖీభవ. చంద్రన్న సుఖీభవ..అన్నా కేంటిన్ల వద్ద ప్రతి పేదవాడి నుంచి వినబడుతున్న మాటలివి. పేదోడి కడుపు నింపేందుకు గతంలోనే చంద్రబాబు ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల్లో అన్నాకేంటిన్లు తెరిచి 5రూపాయలకే రుచికరమన వంటకాలతో పేదోడి కడుపు నింపేది. అయితే జగన్ రెడ్డి ప్రభుత్వం పేదోడిపై కత్తి కట్టి రాజకీయ దుర్బుద్ధికి అన్నా కేంటిన్లడోర్స్ క్లోజ్ అయ్యాయి. చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే అన్నా కేంటిన్ల తలుపులు తెరిపించింది. లోగడున్నచోటే తునిలో అన్నా కేంటిన్ తెరుచుకుంది. పథకాలు ఆరంభ శూరత్వం చూపించి చేతులు దులుపుకునే నేతలను చాలా మందిని చూసాము. అయితే చక్కని విజన్ తో సుపరిపాలన అందిస్తున్న యువనేత్రి ఎమ్మెల్యే యనమల దివ్య మాత్రం తన హయాంలో ఆవిష్కృత మయిన పథకాలు జనరంజకంగా ముందుకు సాగాలని అభిలాషిస్తూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న తీరు ప్రశంసలందుకుంటోంది. ఈనేపథ్యంలో ఇవాళ ఎమ్మెల్యే యనమల దివ్య తుని పట్టణంలోని అన్నా కేంటిన్ ను చడీచప్పుడు కాకుండా ఆకస్మికంగా తనిఖీ చేసారు. మధ్యాహ్న భోజనంకు వచ్చిన పేదలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే యనమల దివ్య వంటకాలపై ఆరా తీసారు. అందరి నోటా ఒక్కటే మాట. అయిదు రూపాయలకే నవ రసాలాంటి పసందైన వంటకాలు ఆహా..ఆహా..ఏమిరుచీ..అనిపిస్తున్నాయని తమఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే యనమల దివ్య స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నేత యనమల రాజేష్ మాజీ చైర్మెన్లు ఇనుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి సత్యనారాయణ,మల్ల గణేష్, కమీషనర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## తుని రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన డీఐజీ తలుపులమ్మ వారికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి తుని






.ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ తుని రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఇక్కడికి వచ్చిన డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి రూరల్ సర్కిల్ పరిధిలో రికార్డులను పరిశీలించిన డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం అమ్మవారి దర్శనం కోసం ఆయన లోవ దేవస్థానంకు వెళ్ళారు. ఆలయ మర్యాదలతో డీఐజీ జీవీజీ అశోక్ కుమార్ కు దేవస్థానం అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు చెన్నకేశవ రావు,గీతా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కోచింగ్ తీసుకున్న ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు కావాలి: జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

### జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభం

ప్రజా భూమి జగ్గంపేట




స్థానిక గోకవరం రోడ్డులో గల కాపు కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 11: 19 నిమిషాలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ముందుగా సరస్వతి దేవికి, సర్వేపల్లి రాధాకృష్ణకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్లాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత డీఎస్సీ కోచింగ్ ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని ముఖ్యంగా క్వాలిఫై లోనే 80% శాతం అవడం చాలా ఆనందంగా ఉందని ఇదేవిధంగా ఉపాధ్యాయ ఉద్యోగాల్లో కూడా అత్యధిక శాతం ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఇది ప్రభుత్వం ద్వారా ఇచ్చే కోచింగ్ కాదని మా కార్యకర్తల సహకారంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నామని మీరు ఉద్యోగాలు సాధించి నీ తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలని అదే మాకు మీరు కృతజ్ఞత ని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చ య్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట రవి, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, జీను మణిబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, ఘూజింగం సత్తిబాబు, దాసరి సీతారామకృష్ణ, బత్తుల సత్తిబాబు, తోలేటి సూర్యనారాయణ, గద్దె మారుతి, క్లస్టర్ ఇన్చార్జులు, పాఠం శెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, యర్రంశెట్టి బాబ్జి, సర్పంచులు, అడబాల ఆంజనేయులు, సర్వసిద్ధి లక్ష్మణరావు, కమ్మిల వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ నీలం చక్రధర్, ఎమ్మెస్ మూర్తి, ఉదయ భాస్కర్ చౌదరి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్!



ప్రజాభూమి, రామచంద్రపురం.

అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఇద్దరు వ్యకులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం రామచంద్రపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని క్యాంప్ ఆఫీసులో అందించారు. రామచంద్రపురం మండలం ఉండూరు గ్రామానికి చెందిన అనుసూరి రాంబాబు, రామచంద్రపురం పట్టణానికి చెందిన గుత్తుల ముత్యాల రాజు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మెరుగైన వైద్యం చేయించు కోవడానికి ఆర్థిక సహాయం చేయాలని గత సెప్టెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రినిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారి అనారోగ్య సమస్యలను గుర్తించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో నిధులు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 40 వేల రూపాయల చెక్కును అనుసూరి రాంబాబుకు, 75,వేల 699 రూపాయల చెక్కును గుత్తుల ముత్యాల రాజుకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నేతలు,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో

## తూర్పుగోదావరి జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎంపిక.



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఎ పి జె ఎ సి అమరావతి మహిళా విభాగం తూర్పు గోదావరి జిల్లా శాఖ ఛైర్పర్సన్ నాగలక్ష్మి అధ్యక్షతన రాజమండ్రి డివిజనల్ శాఖ కమిటీ, కొవ్వూరు డివిజన్ శాఖ ఏర్పాటు కొరకు రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ ఆఫీస్ సమావేశ మందిరం నందు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ఏ.పీ జే.ఏ. సీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ పారె లక్ష్మి సెక్రటరి సునీత తూర్పు గోదావరి జిల్లా చైర్మన్ ప్రసాద్ శివ కుమార్ ప్రధాన కార్యదర్శి ల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం డివిజన్ శాఖ కొవ్వూరు డివిజన్ శాఖ కమిటీలను 8 మంది సభ్యులతో రెండు కొత్త కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం తూర్పు గోదావరి జిల్లా నాయకురాళ్లతో పాటు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం: పోలం చిన్న



ప్రజాభూమి శంఖవరం :

రాష్ట్రంలో గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి నేత మండపం గ్రామానికి చెందిన పోలం చిన్న పేర్కొన్నారు. పల్లె పండుగలో భాగంగా నూతనంగా మండపం లో 4 సీసీ రోడ్లకు పోలం చిన్న కార్యకర్తలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ దేశ పురోగతి సాధించడానికి గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. స్థానిక శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సహకారంతో మండపం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చిన్న పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులకు నాంది పలికారని, గ్రామ పంచాయతీల అభివృద్దే ధ్యేయంగా పల్లె పండుగ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని శివ అన్నారు. ఈ కార్యక్రమంలోఇంచార్జ్ ఏపీవో శ్రీనివాస్, సుంకర వెంకట సూరి, నక్క నాగేశ్వరరావు, ఊటుకూరు బాబులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో జిల్లా కలెక్టర్



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో గురుకుల పాఠశాలలో జరిగే విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో జిల్లా కలెక్టర్ సన్మోహన్ నగిలి పాల్గొన్నారు. ఎన్ సి సి పేరెంట్ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు గౌరవ వందనం సేకరించారు . కలెక్టర్ మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు. ఎన్ సి సి విద్యార్థులు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు

## పిఠాపురంలో వ్యక్తి మృతి..



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం మండలంలో కందరాడ ఓ రైస్ మిల్లులో షెడ్డు వర్క్ చేస్తుండగా ప్రమాదవసత్తు పైనుండి జారిపడి తల వెనుక భాగానికి తీవ్రగా తగలడంతో ఆ వ్యక్తిని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు .మృతి చెందిన వ్యక్తి పేరు. పుట్టి వెంకటరమణ. వయసు 38.మృతి చెందాడు.. విషయం తెలుసుకున్న పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్ వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి పరిశీలించారు..మృతుని పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

## వైవీ సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మురళీ కృష్ణంరాజు



ప్రజాభూమి ప్రత్తిపాడు

రాజ్యసభ వైస్సార్సీపీ ఎంపీ వై.వి.సుబ్బారెడ్డిని తాడేపల్లిలో ఆయన స్వగృహంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారిరువురు ప్రత్తిపాడు నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం.ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైవీ సుబ్బారెడ్డి కోరినట్లు మురళీ కృష్ణంరాజు మీడియాకి తెలిపారు.

## శ్రమిద్దాం...కూటమి సత్తా మరోసారి చూపిద్దా!

### ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలుపి పించుకుదాం

### నియోజకవర్గం ఎన్డిఏ కూటమి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి సుభాష్ పిలుపు.

ప్రజాభూమి,రామచంద్రపురం





రానున్న ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శ్రమించాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు.ఎన్డిఎ కూటమి నాయకులు ఆధ్వర్యంలో రామచంద్రపురం లయన్స్ క్లబ్‌లో జరిగిన విస్తృతస్థాయి సమా వేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథిగా రాయలసీమ శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూపట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. విద్యావంతులైన గ్రాడ్యుయేట్లు, టీచర్లు, అన్ని వర్గాల వారు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేశారన్నారు.అదే వరవడితో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని ఈ చీకటి పరిస్థితిని మార్చడంలో విద్యావంతులు ముందుకొచ్చి మార్పు తీసుకొచ్చారన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప సిఎం పవన్ కళ్యాణ్, పురం దేశ్వరి లపై అపారమైన నమ్మకంతో 164 సీట్లు గెలిపించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క పట్టభద్రుడుకి కూడా ఉద్యోగం ఇవ్వలేని స్థితిలో జగన్ అరాచక పాలన సాగిందని గుర్తు చేశారు.కల్తీ మద్యం, ఇసుక మాఫియా, రేషన్ బియ్యం మాఫియా, డ్రగ్స్ మాఫియాతో రెచ్చిపోయిన జగన్ ప్రభుత్వం ఎన్నో కుటుంబాల్లో విషాదాలు నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. . గత ప్రభుత్వానికి పూర్తి భిన్నంగా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం రేయింబవళ్లు శ్రమిస్తూ కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే నిరుద్యోగ నిర్మూలన కోసం మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16,430 పోస్టులు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. రాబోయే కాలమంతా స్వర్ణ యుగమేనని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దగలవారీగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వంపై రూ.2,వేల 794 కోట్లు అదనపు భారం పడుతున్నా దీపావళి నుంచి అర్హులైన వారికి ఏడాదికి 3 ఉచిత గ్యాస్ బండ లు ఇస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్వయం ఉపాధి లభించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, చిన్న చిన్న చేతి పనులు చేసుకొనే వారికి కూడా ప్రోత్సాహం అందిస్తామన్నారు. రామచంద్రపురంలో రోడ్ల అభివృద్ధి కోసం రూ.13 కోట్లు కేటాయించి పనులు చేస్తున్నామని, మరో రూ.10 కోట్లు త్వరలో మంజూరు చేస్తామన్నారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ సభ్యత్వం తీసుకుని, ఆపద సమయాల్లో పార్టీ అమలు చేస్తున్న రూ. 5 లక్షల ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పొందాలన్నారు. మరో ముఖ్య అతిథి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జనసేన న ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, బిజెపి అనకాపల్లి ఇన్చార్జ్ కర్రి చిట్టిబాబు, బిజెపి టౌన్ ప్రెసిడెంట్ కే రాఘవేంద్రరావు, కూటమి నాయకులు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అక్కల విశ్వంత రాయ్, సాయి బాబా, పెంకే సాంబశివరావు, పిల్లా వెంకట్రావు ,ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని, గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసినప్పటికీ పట్టభద్రులు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన తరువాత ఆ ఓటు రద్దవుతుందని, ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఖచ్చితంగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు కావాల్సి ఉంటుందన్నారు. 90 శాతం మంది గ్రాడ్యుయేట్లు కూటమికి అనుకూలంగా ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకుని గ్రాడ్యుట్స్ ఓటు నమోదు చేయించి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో కాకినాడ రామారావు, పేపకాయల బాబ్జీ, జనసేన జిల్లా కార్యదర్శి సంపత్,మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న,ఇళ్ళ వెంకటేశ్వరరావు, పామర్తి రాయుడు, డా.ఎం. రాంబాబు పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో అక్టోబర్ 29 నైపుణ్య గణన శిక్షణ

### -30 రోజుల పాటు సచివాలయ సిబ్బందిచే నైపుణ్య గణన
### - జాయింట్ కలెక్టరు ఎస్ చిన్న రాముడు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా పరిధిలో అక్టోబరు 29 నుంచి నైపుణ్య గణన 30 రోజుల పాటు నిర్వహించనున్నట్లు జిల్లా నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 రోజులపాటు నైపుణ్య గణన చేపట్టనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్, మండల స్థాయి నోడల్ అధికారిగా మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వ్యవహరిస్తారన్నారు. జిల్లా స్థాయి నైపుణ్య గణన శిక్షణ ఎపిఎసెస్డిసి మాస్టర్ ట్రైనర్ అధ్వర్యంలో మండల స్థాయి, మునిసిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘంలకి 29 తేది న నైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు తెలిపారు. సంబంధిత శిక్షణా కార్యక్రమానికి గ్రామ వార్డు సచివాలయం నుంచి ఇద్దరేసి చొప్పున కార్యదర్శులు హాజరై వారు మండల స్థాయి సిబ్బందికి నైపుణ్య గణన శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందు కోసం సచివాలయం పరిధిలో ఉన్న అందరి సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులందరికీ నైపుణ్య గణన సర్వే గురించి వివరించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని సమన్వయ శాఖల ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమ కార్యాచరణ సిద్ధం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అన్ని మండలాల్లో 30 రోజుల్లో సర్వే పూర్తి చేయాలనీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## బాణసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలంలో ఏర్పాటు చేయబోతున్న బాణసంచా దుకాణాలకు అనుమతులు లేకపోతే చర్యలు తప్పవని తాసిల్దార్ చిన్నారావు అన్నారు. మండలంలో ఏర్పాటు చేయబోవు దుకాణాలకు స్థలాలను శుక్రవారం తాసిల్దార్ చిన్నారావు, కొత్తపల్లి ఎస్సై వెంకటేష్, అగ్నిమాపక అధికారులు పరిశీలించారు. కొత్తపల్లి, ఉప్పాడ, మూలపేట తదితర గ్రామాల నుండి 11 దుకాణాలుకు దరఖాస్తులు చేసుకున్నారని వాటి స్థలాలను పరిశీలించిన తర్వాత అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుమతులు పొందిన వారే బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయాలని అనుమతులు లేకుండా దుకాణాలను ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసేవారు నిబంధనల ప్రకారం దుకాణాలను ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఉప్పాడవీఆర్వో సురేష్ ఉన్నారు

## ఆచరణ సాధ్యంకాని టార్గెట్లను నిలిపివేయాలి!

### రామచంద్రపురంలో నిరసనతెలిపిన తపాలా ఉద్యోగ సంఘాల నేతలు.

ప్రజాభూమి రామచంద్రపురం



అశాస్త్రీయమైన, ఆచరణ సాధ్యం కాని రోజుకో రకమైన టార్గెట్లను వెంటనే నిలుపుదల చేయాలని తపాల ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం పట్టణంలో ప్రధాన తపాల కార్యలయం వద్ద శుక్రవారం సాయంత్రం విధులు నిర్వహణ అనంతరం నిరసన కార్యక్రమాన్ని చేశారు. గత మూడు రోజులుగా తపాలా శాఖలో గత కొంత కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిబ్బంది నల్లబ్యాడ్జిలతో తమ నిరసనను వ్యక్తం చేస్తూనే విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తపాల శాఖ ఎన్ఎఫ్పీఈ నేతలు మాట్లాడుతూ ఎన్ఎఫ్పీఈ, ఏఐపీఈయూ గ్రూప్%-%సీ సంఘాల గుర్తింపును కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరుద్దరించాలని కోరారు. 8వ వేతన సవరణ కమిటీని వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ ఓపీఎస్ విధానాన్ని తిరిగి పునరుద్దరించాలని, అన్నికేడర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణం భర్తీ చేయాలని కోరారు. సక్రమైన రీతిలో డాక్ కర్మయోగి, ఐగాట్ కర్మయోగి శిక్షణా కార్యక్రమాలను చేపట్టాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. యూనియన్ నేతలు కొండపల్లి సూర్యనారాయణ, రాంబాబు, సాయికృష్ణ, రామారావు, రాయుడు, గణపతి, గంగరాజు, గౌతమ్, సీతామహలక్ష్మి, రాజేశ్వరి, వెంకటరమణ, సురేష్, సీహెచ్ శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు

## పశు సంపదను కాపాడుకోవాలి! పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం



దేశ,రాష్ట్రంలో ఉన్న పశు సంపదను పరి రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. భారతదేశ 21వ పశు గణన కార్యక్రమం శుక్రవారం పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఈ పశుగణన కార్యక్రమం అక్టోబర్ 25న ప్రారంభమై వచ్చే ఏడాది 2025 ఫిబ్రవరి 28 కి ముగిస్తారని అన్నారు. భారతదేశంలో, అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని పశువులు ఉన్నాయి, పశు సంపదలో మన దేశం రాష్ట్రం ఏ స్థానంలో ఉంది తెలుసుకునేందుకు ఈ పశు గణన ఉపయోగపడుతుందన్నారు. అలాగే పశుసంపదను బట్టి బడ్జెట్ కేటాయింపులు కూడా జరుగుతాయి అన్నారు. పశువులకు ఇచ్చే వ్యాక్సిన్, పాలు గుడ్లు మాంసం మనకు సరిపడా ఉత్పత్తి ఉందా లేదా అనే అంశాలు కూడా పశు గణన ద్వారా తెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఓ రామకృష్ణ, డాక్టర్ రామచంద్రరావు, డాక్టర్ విజయదుర్గ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత పశు గణన సర్వేకు సంబంధించిన పోస్టర్స్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆవిష్కరించారు.



### నవరాత్రుల సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలం కుతుకుమిల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయం నందు దసరా సందర్భంగా నవరాత్రులు నిర్వహణ అనంతరం ఆలయకమిటి వారు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమానికి ఆంజనేయ స్వామి ఆలయం కమిటి వారి ఆహ్వానం మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు కుతుకుమిల్లి గ్రామం నందు గల ఆంజనేయస్వామి ఆలయంనకు వెళ్ళి ముందుగా ఆంజనేయస్వామివారిని ఆలయపెద్దల సమక్షంలో దర్శించుకొని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదంను స్వీకరించారు. అనంతరం అన్నసంతర్పణ నిమిత్తం 2000/- రూపాయలను తమ వంతు చందగా ఆలయ కమిటి పెద్దలకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల సీతరాంబాబు,ఆలయకమిటి పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## జాతీయ సైన్స్ అవార్డు గ్రహీత కు ఘన సన్మానం



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణానికి చెందిన జాతీయ సైన్స్ అవార్డు గ్రహీత ,బ్రాహ్మణ కరివెన సత్రాల సలహాదారు గా నియమి తులైన పెద్దలు టీ జగన్నాద్ గారిని దుశ్శార్వాతో ఘనంగా సన్మానించారు అనంతరం బ్రాహ్మణ సంఘాల పెద్దలు గోపాలుని హరిహర రావు, ప్రముఖ న్యాయవాది పురాణం సుబ్రమణ్యం ఎన్జీవో సంఘము ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస శాస్త్రి, శివాలయం మాజీ చైర్మన్ కేశవ రావ్, ఆడిటర్ నాగరాజు, అగ్ని రామకృష్ణ, సాధన విద్యా సంస్థ ల డైరెక్టర్ జి ఎల్.రమేష్ బాబు, నారాయణాచార్యులు,ఎక్స్ సర్వీస్ సంఘం నేత శేష సాయి , శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు

## పూర్వపు విద్యార్థులు జిరాక్స్ మిషన్ అందజేత



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురంగజ్జల.కొండ (గ్రామం) నందు 2008-09 10వ తరగతి చదివిన.పూర్వ విద్యార్థులు సాదం వీరనారాయణ, వి. నాగ అంజయ్య ,ఐ .సాయి లోకేష్ ,నారు బాపన్ రెడ్డి ,జె .చిన్ననాసరయ్య, వై .నాగేశ్వర రావు మొవారు పాఠశాలకు 20వేల రూపాయల విలువైన నకలు ముద్రణ యంత్రం (జిరాక్స్ మిషన్) వితరణ ఇవ్వడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులుడిరామాంజనేయ రెడ్డి మరియు ఉపాధ్యాయ సిబ్బంది అభినందించడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వాసవి విద్యానికేతన్ విద్యార్థిని



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లోని వాసవి విద్యానికేతన్ విద్యార్థిని సిహెచ్.హేమలత నిన్న ఎస్ జి ఎఫ్ ఐ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చీరాల లో జరిగినటు వంటి ఆఫ్ ఇండియా) వారు నిర్వహించిన జిల్లా స్థాయిలో బాడ్మింటన్, అండర్ 14 విభాగం నుంచి తన ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది. ఇందుకు గాను పాఠశాల ప్రిన్స్ పత్ %డ% డైరెక్టర్ కె రంగయ్య మరియు ఏ వో కె . రంజిత్ కుమార్ 8వ తరగతి చదువుతున్న . సిహెచ్ హేమలతను రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆశీర్వదిస్తు దుశ్శాలువా మరియు మెడల్ లో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో . సిహెచ్ హేమలత మరియు పాల్గొన్న మిగతా విద్యార్థినులు హర్షిణి సాయి, దివ్య, వర్షితలను ప్రోత్సహించి రాష్ట్రస్థాయి కి తీసుకెళ్ళిన పి ఈ టి ఆర్. ఆంజనేయలు మరియు లాజర్ ను కొనియాడారు. ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు మరియు విద్యార్థులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు జన్మదిన సందర్భంగా పేదలకు అల్పాహారం పంపిణీ



ప్రజాభూమి మార్కాపురం

**అత్యంత** ప్రతిష్టాత్మకముగా నిర్వహించుచున్న. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్సంస్థవ్యవస్థాపకులు: కల్వకుంట్ల చంద్రసేనగుప్తా వర్ధంతి సందర్భముగా వాసవి క్లబ్స్ గ్రూప్(విజన్ క్లబ్, వాసవి క్లబ్) వారు ఉదయం అయ్యప్ప స్వామి గుడి చెన్నకేశవ దేవస్థానం, మార్కండేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిరుపేదలకు అల్పాహారము ఏర్పాటు చేసి, మరి కొంతమందికి నిత్యావసర సరుకులు ఇవ్వడ మైనది, మధ్యాహ్నము సాయిబాబా మందిరము నందు మన వ్యవస్థాపక అధ్యక్షులకు శ్రద్ధాంజలి ఘటించి బీదలకు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడమైనది, ఈకార్యక్రమమునకు ప్రెసిడెంట్స్: చినమనగొండ శివకుమార్, గార్లపాటి రామకృష్ణ, ట్రెజరర్స్: లింగం పూర్ణచంద్రరావు, పాదర్తి హరి, రీజియన్ చైర్ పర్సన్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, విజన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు: వెలుగూరి వెంకటేశ్వర్లు, సాయిబాబా దేవాలయ సిబ్బంది, మరి కొంతమంది ప్రజలు పాల్గొనడము జరిగినది.

### పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించిన ఎస్సై



ప్రజాభూమి మార్కాపురం

పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఈరోజు పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్ దేవరాజు గట్టు వద్ద గల కిట్స్ కాలేజీ నందు విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణ లో యువత యొక్క పాత్ర నివారణ చర్యల గురించి ఎస్సే రైటింగ్ మరియు ఎలాక్యూషన్ పోటీలు నిర్వహించడమైనది, అంతేకాకుండా ఓపెన్ హౌస్ లో భాగంగా కిట్స్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ స్టేషన్ మరియు పోలీసు విధులు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది..

## రేపు శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ రాక

### -దేవరపల్లి లో దత్త ఆశ్రమ ఏర్పాటుకు భూమి పూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మైసూరు దత్తపీఠ ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద స్వామీజీ ఆదివారం హిందూపురం ప్రాంతంలో పర్యటించనున్నట్లు అనఘా దత్త ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని వీవర్స్ కాలనీ శ్రీ రామాలయంలో జరిగే అనఘా వ్రతంలో పాల్గొంటారన్నారు. అదే విధంగా మండలంలోని దేవరపల్లిలో దత్త ఆశ్రమ శాఖ ఏర్పాటుకు భూమి పూజ చేస్తారని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అమరావతి రైల్వే లైన్ మంజూరు హర్షణీయం

### - కూటమి పాలనలో రాష్ట్రం అనారోగ్య ఆంధ్ర ప్రదేశ్ అయింది

### - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రజాభూమి, కడప

ఖమ్మం జిల్లా లోని ఎర్రుపాలెం నుంచి గుంటూర్ జిల్లా లోని నంబూరు వరకు రాజధాని అమరావతి మీదుగా రూ. 2245 కోట్ల తో 57 కిలో మీటర్ల పొడవుతో ,కృష్ణా నది మీద 3.2 కిలోమీటర్ల పొడవు వంతెన తో అమరావతి రైల్వే లైన్ ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్. నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, రాజధాని అమరావతి నీ దేశం లోని వివిధ నగరాలతో, పోర్టులతో అనుసంధానం చేసేటందుకు ఎంతో ఉపయోగ పడుతుంది.గతం లో 2017 లో కూడా ఇలాగే అమరావతి రైల్వే లైన్ మంజూరు అయింది కానీ ఆచరణలోకి రాలేదు ఇది కూడా అలా, కాకుండా అనుకున్న విధంగా 4 సంవత్సరాలలో పూర్తి చేయాలి. టిడిపి కూటమి పాలనలో రాష్ట్రం అనారోగ్య ఆంధ్ర ప్రదేశ్ అయింది. జూన్, జులై మాసాలలో రాష్ట్ర వ్యాప్తంగా దయేరియా విజృంభించింది. జగ్గయ్యపేట, సామర్లకోట, పిడుగురాళ్ల, ఖాజీపేట తదితర ప్రాంతాలలో కొందరు చనిపోయారు. ఆగష్టు మాసంలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు విజృంభించాయి.మళ్ళీ ప్రస్తుతం డయేరియా విజృంభించింది. విజయనగరం జిల్లా గుర్ల మండలం లో450 మంది వరకు ఆసుపత్రుల పాలయ్యారు. రాములమ్మ, సూరమ్మ ఇలా 8 మంది చనిపోయారు. పాఠశాలలో బెంచీలమీద పడుకోబెట్టి సెలైన్ ఎక్కించారు. నిన్నటినుంచి పల్నాడు జిల్లా, దాచేపల్లి నగరపంచాయితిలోని అంజనాపురం కాలనీలో 16 మంది వాంతులు, విరేచనాలతో ఆసుపత్రులలో చేరారు. తమ్మిసెట్టి వెంకటేశ్వర్లు, బండారు చిన వీరయ్య చనిపోయారు.త్రాగునీరు కలుషితం కావడం, పారిశుధ్య లోపం కారణాలు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంటువ్యాధుల నివారణ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి అని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోంది అని అన్నారు.

## జిల్లాలో 36 డెంగు పాజిటివ్ కేసులు, నార్మల్ జ్వరాల వల్ల కూడా రక్త కణాలు తగ్గవచ్చు,

### ఎలిషా టెస్ట్ ద్వారానే డెంగ్యూ పాజిటివ్ నిర్ధారణ. జిల్లా వైద్యాధికారి ఉమామహేశ్వరరావు



ప్రజా భూమి ముద్దనూరు

మండలప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ని ఆరవ వార్డులోని ఎస్ వి గిరి,ఎల్ యం కాలనీలో జిల్లా వైద్యాధికారి ఉమా మహేశ్వరరావు శుక్రవారం విజిట్ చేసి పరిసర ప్రాంతాల్లో మురుగు నీటితో నిల్వ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కాలువను పరిశీలించారు. అనంతరం గత కొన్ని రోజుల నుండి ఈ ప్రాంతంలో డెంగు తదితర వ్యాధులు వ్యాప్తి సమాచారం ఉండడంతో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని వైద్య సిబ్బందిని అనంతరం కాలనీకి చెందిన కాలనీవాసులతో మాట్లాడుతూ. కాలువలో దోమ నివారణ ఆయిల్ బాల్స్ వేయించడం జరిగింది. అలాగేపంచాయతీ అధికారుల తో కాలువ లో నిల్వ ఉన్న మురికి నీరు పారుదల జరిగే టట్లు చూడాలని వారిని ఆదేశించడం జరిగింది. అనంతరం6వ వార్డ్ లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సిబ్బందితో సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు విస్తృత వ్యాప్తి చెందుతున్న ఈ రెండు కాలనీలలో ఆరోగ్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య విస్తీర్ణ అధికారి శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వైద్యాధి కారి కరిష్మా, మలేరియా సబ్ యూనిట్ అధికారులు లక్ష్మయ్య, ప్రసాద్, హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, ల్యాబ్ టెక్నీషియన్ జాన్సన్, ఫార్మాసిస్ట్ జగ దీష్, ఏ యన్ యం ఇందిరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్, పంచాయతీ సిబ్బంది కార్మికులు, ఆశా కార్యకర్తలు భారతి, నీలవేణి, విజయలక్ష్మి, చంద్రాబాయ్, సంధ్య, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకహోదా, స్టీల్ ప్లాంట్ ఊసేలేదు

### - గత ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం

### - ఎంపిలు, ఎమ్మెల్యేలు పట్టించుకోకపోవడం శోచనీయం

### - కాంగ్రెస్ ఇంఛార్జి దృవకుమార్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేకహోదా అమలు, కడప స్టీల్ ప్లాంట్ పై ఊసే లేదని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మూలంరెడ్డి దృవకుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకహోదాతో పాటు ఇతర హామీలు ప్రకటించిందన్నారు. అయితే దురదృష్టవశాత్తు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయని, దీంతో విభజన హామీలు, ప్రత్యేకహోదాను నీరుగార్చా యన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదాపై మొదటి సంతకం చేస్తానని రాహుల్ గాంధీ అనేక సార్లు చెప్పారన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేంద్రానికి గులాంగిరి చేసిందని, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. అలాగే ప్రస్తుత ఏపి సిఎం చంద్రబాబు ప్రత్యేకహోదా గురించి మాట్లాడక పోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం కేంద్రంతో జత కలిసిన కూటమి ప్రభుత్వానికి మంచి అవకాశమని, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేకహోదాపై కృషి చేయాలన్నారు. దీనిపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేకహోదా అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. లేకుంటే ఏపి కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ఎంపిలు, ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా కడప ఎంపీ ప్రత్యేకహోదా గురించి అడిగిందే లేదని, ప్రశ్నించే లేదన్నారు. అదే వైఎస్ షర్మిలారెడ్డి ఎంపిగా గెలిచింటే పార్లమెంటులో ప్రత్యేకహోదాపై ప్రశ్నించే వారని, పోరాటం చేసి నిలదీసేవారన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ ఫుట్ బాల్ పోటీలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ -14 బాల,బాలికల ఫుట్ బాల్ క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుండి 520 మంది క్రీడాకారులకు సంబంధించి భోజన వసతి, మెడికల్, గ్రౌండ్స్ ప్రిపరేషన్ అన్నింటిని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన సొంత నిధులు వెచ్చించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఖర్చులతో చేయిస్తున్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించమని ఎమ్మెల్యే ఆదేశాలు కూడా ఇచ్చారన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి, ముందుగా జాతీయ క్రీడా పతాకాన్ని, తర్వాత ఎస్జీఎఫ్ క్రీడా పథకాన్ని ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. క్రీడాకారులు చేసిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. అన్ని జిల్లాల నుండి ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. శాంతికి చిహ్నమైన శాంతి కపోతాలను కూడా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, కౌన్సిలర్ డిఈ రమేష్, హిందూపురం ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ జేవి అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సామ్రాజ్యం , ఎంఈఓ గంగప్ప, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి మొరార్జీ యాదవ్, కార్యనిర్వహణ కార్యదర్శి లోకనాథ్, ఆర్ డి టి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, ఏపీ రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు వేణుగోపాల్, టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్,కోశాధికారి రామకృష్ణ, గౌరవాధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ నాయకులు సురేష్ కుమార్,రామకృష్ణ, వివిధ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం



ప్రజా భూమి, లేపాక్షి:

మండల పరిధిలోని మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ 30 వేల రూపాయల విరాళాన్ని కన్వీనర్ జయప్ప ద్వారా కమిటీ సభ్యులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాలలో గదులు లేక విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతుండేవారు. ఈ విషయాన్ని సర్పంచ్ రామచంద్రారెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ షాజు తదితరులు కన్వీనర్ అయ్యప్ప దృష్టికి తీసుకువచ్చారు. కన్వీనర్ జయప్ప ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే తాత్కాలిక షెడ్ల నిర్మాణానికి 30 వేల రూపాయలను ఎమ్మెల్యే జయప్ప ద్వారా కమిటీ సభ్యులకు పంపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి ఆనంద్ కుమార్ ,టిడిపి నాయకులు మూర్తి, రామాంజి, ముబారక్, నాగరాజు ,ఖలీల్, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహానికి రూ. లక్ష విరాళం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన సూగూరు ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న భారీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టకు ఈడిగ రామయ్య కుమారులు ఈడిగ నరసింహప్ప సతీమణి ఈడిగ ఆదిలక్ష్మమ్మ, శ్రీనివాసులు శుక్రవారం రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆంజనేయ స్వామి ట్రస్ట్ ప్రతిధులకు అందజేశారు. స్వామివారి విగ్రహ ఏర్పాటుకు శాశ్వత సేవాకర్తగా ఈ విరాళాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ , ప్రముఖ కాంట్రాక్టర్ వైసీ చంద్ర శేఖర్ , ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## విందు కార్యక్రమానికి హాజరైన తెలుగు తమ్ముళ్లు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష మనవరాలు చిన్నారి దిల్ షాని కేశఖండన నిర్వహించారు ఈ సందర్భంగా విందు ఏర్పాటు చేశారు ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా మంటపంపల్లి ఎంపిటిసి సుంకేసుల భాష మాట్లాడుతూ మా మనవరాలు పుట్టిన నాటినుండి అదృష్టం కలిసి వచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్వీ రమణ, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముద్దుకృష్ణారెడ్డి, వీరాంజనేయరెడ్డి, కోనరాజు పల్లి మాజీ సర్పంచ్ భాష, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గగ్గుటూరి మౌలాలి, పత్తి సుబ్బరాయుడు, కోనేటిశెట్టి రవికుమార్, పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# ఈనెల 27న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ..!

ప్రజా భూమి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 28 నుండి 30వ తేదీ వరకు జరగనున్నపవిత్రోత్సవాలకుఅక్టోబరు 27వ తేదీన సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణనిర్వహించనున్నారు. పవిత్రోత్సవాల్లో మొదటిరోజైన అక్టోబరు 28వ తేదీన ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30గంటలకుపవిత్రప్రతిష్ఠ నిర్వహించనున్నారు. రెండో రోజు అక్టోబరు 29వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు అక్టోబరు 30వ తేదీ రాత్రి 7 గంటలకుపూర్ణాహుతితో పవిత్రోత్సవాలుముగియనున్నాయి.పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవార్ల వీధి ఉత్సవం నిర్వహించనున్నారు.వైదిక సంప్రదాయం ప్రకారం జాతాశౌచం, మృతాశౌచం వంటి వేళల్లో ఆలయ ప్రవేశం నిషిద్ధం. అయినా యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో వేదపఠనం, ఆలయశుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలునిర్వహిస్తారు

# రైతు నారాయణ మృతదేహానికి ఘన నివాళులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపు రం కు గ్రామానికి చెందిన బింగి నారాయణ అనే రైతు గురువారం విద్యుత్ షాక్ కి గురై అక్కడిక క్కడే మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,మున్సి పల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళిలు శుక్రవారం వెంకటాపురం గ్రామం చేరుకొని నారాయణ మృతదేహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రైతు కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# దివ్య గ్రంధం ఖురాన్ కంఠస్థం చేయడం అభినందనీయం

## -విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అరబిక్ దివ్య గ్రంథం ఖురాన్ కంఠస్థం చేయడం అభినందనీయమని ఆహాలే సున్నతుల్ జమాత్ అధ్యక్షులు మహాబూబ్ దౌలా , అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అద్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ లు ప్రశంసించారు. పట్టణంలోని దారుల్ ఉలూమ్ గౌసియా పాఠశాలలో అరబిక్ దివ్య గ్రంథం ఖురాన్ కంఠస్థం చేసిన 5 మంది విద్యార్థులకు శుక్రవారం అఖిల భారత షహీద్ టి ప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో అరబిక్ పాఠశాల అధ్యక్షులు రహంతుల్లా సేఠ్ అధ్యక్షతన ఉత్తమ హాఫీజ్ ఖురాన్ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, పవిత్ర ఖురాన్ చదివి కంఠస్థం చేయడంతో పాటు దానిని పూర్తిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు సన్మానించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో మౌలానాలు ఇర్ఫాన్, సాజిద్, తన్వీర్, వసీవుల్లా, అన్సారి, ఆడిటర్ జబీవుల్లా, జామియా మసీదు కమిటీ సిరాజ్, హాజీ సుబహాన్, ఉబేదుల్లా హుసేన్, న్యాయవాది రిజ్వాన్ ఖాన్, డీసీటీఓ ఇంతియాజ్ అహ్మద్, సెల్ పాయింట్ నూరూల్లా తదితరులు పాల్గొన్నారు.

# యువత పెడదారి పట్టకూడదు

**-ప్రతి పౌరుడికి పోలీసు వ్యవస్థపై కనీస అవగాహన ఉండాలి**

**-సి. ఐ. రాజగోపాల్ నాయుడు**

ప్రజాభూమి, హిందూపురంటౌన్



సైబర్ నేరాలు రోజురోజుకీ పెరిగిపోతున్న నేటి తరుణంలో సెల్ ఫోన్ వాడకాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థులు, యువత పెడదారిని పట్టకూడదని పట్టణ సీఐ కె.రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. అమర వీరుల వారోత్సవాలలో భాగంగా శు క్రవారం పట్టణంలోని వన్ టౌన్ స్టేషన్ లో విద్యార్థులకు పోలీస్ శాఖపై అవగాహన కల్పించారు. బాధితులు సమస్య పరిష్కారం కోసమై పో లీస్ స్టేషన్ కి వచ్చినప్పుడు రిసెప్షన్ సెంటర్ నుండి కేసును ఎన్ఐఆర్ చేసే వరకు పోలీసులు చట్టపరంగా అనుసరించే విధానాలు, న్యాయస్థానాల ఆదేశానుసారం చేయాల్సిన విధులు, కొన్ని ఘటనల్లో పోలీసులు ఎదుర్కొనే సవాళ్లలో భాగంగా లైఫ్ జాకెట్ ని వాడే విధానం, స్టోన్ గార్డ్, పోలీస్ బైక్, షీ టీమ్స్ తదితర అంశాలపై వివరించారు. పోలీస్ స్టేషన్ అంటే 24 గంటలు ప్రజల కోసం తెరచి ఉంచబడే ఒక దేవాలయమని, సత్వర న్యాయం కోసం ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి న్యాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐలు శ్రీధర్, జయరామప్ప, ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్. రంగనాయకులు, అధ్యాపకురాలు ఆశ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కు సిఐటియు వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి షాన్ మోహన్ కు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకట రమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు లు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023 డిసెంబర్ 2024 జనవరి మధ్య జరిగిన మున్సిపల్ సమ్మె సందర్భంగా సమ్మె కాలానికి జీతము, సంక్రాంతి బోనస్ గా 1000 రూ. చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కాకినాడ నగరంలో అమలు కాలేదన్నారు. ఆదివారం పారిశుధ్య కార్మికులకు పూర్తిగా సెలవు అమలు చేయాలన్నారు. స్పెషల్ శానిటేషన్ వర్కర్స్ కి గత 6 నెలలుగా జీతాలు అందడం లేదని, వాటర్ వర్క్స్ డ్రైవర్స్ కు ఆగస్టు, సెప్టెంబర్ జీతాలు అందలేదని, క్లాప్ వాహన డ్రైవర్స్ కు కూడా ఆగస్టు, సెప్టెంబర్ నెలల జీతాలు నేటికీ అందలేదని, ఫిబ్రవరి నుండి పిఎఫ్ ఈఎస్ఐ కార్మికుల ఖాతాలకు జమకాలేదని, శానిటేషన్ వర్కర్స్ కి సేఫ్టీ సౌకర్యాలు అందించాలని , కారుణ్య నియామకాలు జాప్యం లేకుండా చూడాలని తదితర 14 డిమాండ్ లతో కూడిన వినతిపత్రం సమర్పించామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్ వేయించాలని ఆగస్టు నెలలో కమీషనర్ వారిని కోరినా అమలు కాలేదన్నారు. నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ వారు జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వీరబాబు, రమణ కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సానుకూలంగా స్పందించారు.

# నియోజకవర్గంలోఅధికారులు- ప్రజాప్రతినిధులు కృషితో అభివృద్ధికి జీవం..!

**కళా విహీనమైన గ్రామాలలో వెలుగులు నింపుదాం...**

**బాధ్యతగా పనిచేసే అధికారులకు తాను వెన్నుదన్నుగా ఉంటా.**

**నిధుల కోసం ఎదురుచూపు అవసరం లేదు:పులివర్తి నాని..**





ప్రజా భూమి,చంద్రగిరి:

అధికారులు ప్రజాప్రతినిధుల కృషితో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి జీవం పోద్దామని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయానికి విచ్చేసిన ఎంఎల్ఏ కు ఎంపీపీ మావిళ్ళ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఎంపిడిఓ శేఖర్, తహశీల్దార్ శివరామ సుబ్బయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా పశువుల ఆసుప్రతిలో 2వ అఖిల భారత పశుగణన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపిడిఓ సమావేశ మందిరంలో కొత్తగా బదిలీపై వచ్చిన వారితో పాటు అధికారుల అందరిని పరిచయం చేసుకున్నారు. మండలం పరిధిలోని పంచాయతీలో వున్న సమస్యలను అధికారులు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి నిధుల లభ్యతను బట్టి యుద్ధ ప్రాతిపదికన చిన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఎంయల్ఏ ఆదేశాలు జారీ చేశారు. మేజర్ పంచాయతీలో డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అన్ని గ్రామాలలో డ్రైనేజీ, నీటి ట్యాంక్ లు,సీ సీ రోడ్లు, త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు.

**- భూ సమస్యలపై దృష్టి సారించాలి:**

చంద్రగిరి మండలంలో భూ తగాధాలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిపైన అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాని నొక్కి చెప్పారు. గత పాలకులు వల్ల ప్రభుత్వ భూమి చాలా వరకు దురాక్రమనకు గురైందని దానిని ఒకసారి పరిశీలించి నివేదికలు తయారు చేయాలన్నారు.

చంద్రగిరి పట్టణానికి అవసరమగు గోవింద ధామం స్థల సేకరణ వారం రోజులలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. చంద్రగిరి– శ్రీనివాసమంగా పురం దారిలో పౌల్ట్రీ షెడ్డు వద్ద ఆర్టీసీ డిపోకు స్థల సేకరణ చేయాలని కోరారు. ముఖ్యంగా తొండవాడ హౌసింగ్ కాలనీలో సమస్యలు,బినామి పేర్లతో ఉన్న ఇంటి పట్టాలను గుర్తించి,పట్టా హక్కు దారులకు న్యాయం చేసే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు. గత ప్రభుత్వంలో కళావిహీనమైన గ్రామాలలో మనమందరం కలిసి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నిధుల కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని,చంద్రన్న ఉండగా మనకు నిధుల విషయంలో ఆందోళన అవసరం లేదన్నారు. బాధ్యతగా, శ్రమించి పనిచేసే అధికారులకు తామెప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అధికారులంతా టీం సభ్యులని కలిసి అందరూ బాధ్యతగా పనిచేస్తే చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చు ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టిడిపి నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, సింగ్ సుధా, దొర స్వామి నాయుడు, మొక్కల కుమార్ రాజా రెడ్డి, సురేష్ రెడ్డి, ఏజీపల్లి బాల, కొండూరు ప్రవీణ్ రాయల్, శానంబట్ల తులసి రెడ్డి,సక్కురు ధనంజయ రెడ్డి,పులి కంటి మోహన్ రెడ్డి,రాజులు గారివినోద్ కుమార్ రెడ్డి,ఎల్లప్ప రెడ్డి, లోకాద్రి నాయుడు,బాల కిషోర్ ,డిస్ గోపి ,శంకర్, హుస్సేన్, మునిరత్నం రాయల్,తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లు, చెత్తాచెదారం కనిపించకూడదు

**- త్వరలో అనంతలో బీసీ భవన్, కాపు భవన్**

**- స్థలం సేకరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం**

**- ఆర్.అండ్.బి. అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం**

**- వంక ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వండి**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం నగరంలో గుంతల రోడ్లు చెత్తాచెదారం కనిపించకూడదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఆర్.అండ్.బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ఉన్న పరిస్థితుల గురించి ఆయన చర్చించారు.నగరంలో కొన్ని చోట్ల గుంతలు పడ్డ రోడ్లు కనిపిస్తున్నాయని.. వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారులతో పాటు స్లమ్స్ లో అయినా సరే రోడ్లపై చెత్తా చెదారం కనిపించకూడదన్నారు. మరోవైపు వంకల పరిధిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. ఇలాంటి నిర్మాణాల వలనే చిన్న పాటి వర్షం వచ్చినా.. కాల్వల్లో నీరు ప్రవహించక.. కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. అందుకే ముందు ఆక్రమణలు తొలగించాలన్నారు. మున్సిపల్ ఓపెన్ సైట్స్ అక్రమణలకు గురి కాకుండా ఫెన్సింగ్ వేసి.. ఇది మున్సిపల్ స్థలం అన్న బోర్డులు కూడా పెట్టాలన్నారు. మరోవైపు రోడ్లపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడబడితే అక్కడ కనిపిస్తున్నాయని.. దీనిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పశువుల యజమానులకు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేయాలని.. అప్పటికీ వినకపోతే వాటిని గోశాలకు తరలించాలన్నారు. విధి నిర్వహణలో మీకు ఏ సమస్య ఉన్నా.. నా దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతపురం నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడం మీ పాత్ర చాలా ముఖ్యమని.. అందరి సహకారంతో నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలనేది నా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మీరంతా బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే అనంతపురంలో త్వరలో బీసీ భవన్, కాపు భవన్ నిర్మించబోతున్నామని, ఇందుకోసం స్థల సేకరణ చేయాలని మున్సిపల్ అధికారులను అర్బన్ ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# కొవ్వూరు మండలం వాడపల్లి, ఔరాంగబాద్ ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి రామా నాయుడు

**- నదీ ప్రవాహం తగ్గిన వెంటనే ఓపెన్ రిచ్ లు అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుంది**

**- జిల్లా ఇంఛార్జి మంత్రి రామానాయుడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తూర్పు గోదావరి జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసనసభ్యులు మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి వాడపల్లి , ఔరంగాబాద్ ఇసుక ర్యాంపులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో ముఖాముఖి సంభాషించి, వారి ఇబ్బందులు తెలుసుకుని, అనంతరం విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే ఇసుకను ఉచితంగా ప్రజలకు మరింత సరళీకృత విధానంలో వినియోగదారులకి అందించే విధంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగా నేడు క్షేత్ర స్థాయిలో ఇసుక ర్యాంపులు పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఇష్టానుసారం ఇసుక దోపిడీ చేసిందన్నారు. నేషనల్ ట్రిబ్యునల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అభ్యంతరాలు ఉండటం వలన కొన్ని ఇసుక ర్యాంపులను ప్రారంభించ లేకపోయామని, దీనితో ప్రారంభించిన ఇసుక ర్యాంపులు పై నే ఒత్తిడి ఉండటం క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన సందర్భంలో గమనించడం జరిగిందని పేర్కొన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులతో తీసుకువచ్చే ఇసుకను ఆన్లైన్ , ఆఫ్ లైన్ విధానంలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే విధంగా, సమస్యను పరిష్కరించి వినియోగ దారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా గోదావరిలో అటు కృష్ణానదిలో వరద ప్రభావం ఉందని దీనిని అధిగమించి వినియోగదారులకు పూర్తిస్థాయిలో ఇసుకను అందజేస్తామన్నారు. ఓపెన్ రీచ్ లు కూడా ప్రారంభమైతే వినియోగ దారుల డిమాండ్ తగ్గట్టుగా అందరికీ అందుబాటులో ఇసుక ఉంటుందనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వినియోగ దారులకు డిమాండ్ కు అనుసరించి ఇసుకను అందుబాటులో ఉండేలా రెవెన్యూ , ఇరిగేషన్, మైన్స్ అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని ఆదేశించడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వంలో త్రవ్విన ఇసుకకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మేరకు జిల్లా కలెక్టర్ కు, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. బోట్స్ మ్యాన్ సొసైటి లకు అక్టోబర్ 13 నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లింపులు జరుపుతామని ఈ మేరకు అధికారులకి స్పష్టంగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇసుకను ఆన్లైన్లో బుక్ చేసుకునే వారు రాకపోతే ఆఫ్ లైన్ లో వచ్చిన వారికి ఇసుకను అందించే అధికారులు సహకరించాలన్నారు. వాడపల్లి ఇసుక ర్యాంపు ద్వారా ప్రతిరోజు 5 వేల టన్నులు బయటికి వెళ్లే పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ ప్రక్రియను కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీని వలన డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా అన్ని రీచ్ లలో ఇసుక లభ్యత ఉంటుందో అంతా మార్కెట్ లోనికి పంపించడం వలన ఇసుక డిమాండ్ తగ్గి సప్లై పెరుగుతుందని తద్వారా బ్లాక్ మార్ట్ మార్కెటింగ్ కూడా నిరోధించవచ్చునని మంత్రి పేర్కొన్నారు.మంత్రి నిమ్మల రామానాయుడు వెంట శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు, బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డిఓ లో ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఏడి మైన్స్ డి ఫణి భూషణ్ రెడ్డి, పోలవరం సి ఇ నరసింహా మూర్తి, ఇరిగేషన్ ఎస్ ఇ.. జి. శ్రీనివాస రావు, కొవ్వూరు డిఎస్పీ దేవ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఆహ్లాదకరంగా కాకినాడ బోటు క్లబ్ ఉద్యానవనం తీర్చిదిద్దుతాను....

## ఎమ్మెల్యే పంతం నానాజీ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడలో ఉన్న బోటు క్లబ్ ఉద్యాన వనాన్ని ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే రీతిలో మరింత అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం బోటు క్లబ్ ఉద్యానవనాన్ని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి పరచాలని కోరుతూ ఎమ్మెల్యే నానాజీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులలో బోటు క్లబ్ ఉద్యానవనం అధిక విస్తీర్ణం తో ఉందన్నారు. వాకర్స్ సౌలభ్యం కోసం బెంచీలు సమకూర్చడం జరిగిందన్నారు. ఇటీవల పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి బీచ్ ఫెస్టివల్ నిర్వహించమని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. పట్టణ ప్రముఖులతో బీచ్ ఫెస్టివల్ ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నామని అన్నారు. బోటు క్లబ్ ఉద్యానవనం అభివృద్ధి విషయమై పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని నానాజీ హామీనిచ్చారు చింతపల్లి సుబ్బారావు, రవిశంకర్ పట్నాయక్, ఓం నమశ్శివాయ, రాజా తదితరులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు

ప్రజాభూమి



## సనాతన ధర్మం దేవాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### ఒంటిమిట్ట పోతన సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సనాతన ధర్మ పరిరక్షణలో తెలుగునేలకు ప్రత్యేక గుర్తింపు గౌరవము ఉన్నాయని ఆ ధర్మాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని సనాతన ధర్మసారధి బిరుదంకితులు ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. హైదరాబాద్ మియాపూర్ లోని ప్రగతి ఎన్ క్లేవే ప్రగతి మైదానములో 24/10/2024 రాత్రి సనాతన ధర్మము దేవాలయాల పరిరక్షణ అంశాలపైన ప్రసంగం చేశారు. అనంతరం ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ ను అపార్ట్మెంట్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో విశ్రాంత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యదర్శి చక్రవర్తి. జిల్లా విద్యాశాఖధికారి మావిళ్ల లోకనాధం,ప్రముఖ రంగస్థలం నటులు నాగమునేయ్య, పురాణ ప్రవచన కర్త డాక్టర్ సత్యనారాయణ,విద్యారంగానికి చెందిన సుబ్బారెడ్డి శ్రీరాములు, ఆర్ టి సి ఆర్ ఎం కృష్ణశర్మ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీల నమోదు వందశాతం జరగాలి

### - డిపిఎంయు డాక్టర్ నాగశేషిభూషన్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గర్భిణీ స్త్రీల నమోదు వందశాతం జరగాలని జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ యూనిట్ (ఎన్ హెచ్ఎం)అధికారి డాక్టర్ ఏ.నాగశేషిభూషన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం తాళ్లపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలతో సమీక్షించారు. 12 వారాల్లోనే గర్భిణీ స్త్రీల వివరాలు నమోదు చేసుకుని వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏబిహెచ్ఏ గుర్తింపు ప్రతి గర్భిణీలకు లింకు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు స్వాతిసాయి, లక్ష్మిప్రియా, హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓలు వెంకటరత్నం, బసయ్య, ఫకృద్దీన్, సూపర్వైజర్ అరుణాదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు

ప్రజాభూమి పోరుమామిళ్ల:




మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోరు మామిళ్లలోని ఉర్దూ బాలికొన్నత పాఠశాల యందు 8,9,10 తరగతులు చదివే బాలికలకు నెలసరి సమస్యలపై శుక్రవారం అవగాహన సదస్సు ను ఫౌండేషన్ వైస్ చైర్మన్ చిత్తా ప్రజ్వల రెడ్డి, బ్రయాన్స్ హాస్పిటల్ వైద్యురాలు చిత్తా అమితారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు యుక్త వయ్యస్సు వచ్చిన తర్వాత పీరియడ్స్ రావడం అన్నది పకృతి సహజమని ఆ సమయంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తలు తీసుకొంటే ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని ఆ సమయంలో శుభ్రతగా ఉండాలని సానిటరీ నాప్కిన్స్ తప్పకుండా వాడాలని తెలియ చేస్తూ ఎన్నో సలహాలు సూచనలు బాలికలకు అందించారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులు చిత్తా తామస్ రెడ్డి డాక్టర్ గీత సహకారంతో ప్రతి విద్యార్థినికి మెంస్ట్రోపీడియా బుక్స్ ఉచితంగా అందించారు. ప్రధానోపాధ్యా యుడు తిరివీధి జయరాములు, షరీఫ్, బాలరంగయ్య, వెంకటదేవి, కులుసుం, మహాలక్ష్మి, సల్మా తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మదర్ తెరెసా ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా అక్టోబర్ 24 వ తేది నుండి 31 వరకు రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరిం చుకొని స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో అవగా హన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలియ జేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై. తిరుపాల్ నాయక్ ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకొని అవగాహన కలిగించాలని తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులు నడిపేవారు విధిగా సీట్ బెల్టు ధరించాలని, వాహనాలు నడిపే సమయంలో వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి. మల్లేశ్వరమ్మ, లెక్చరర్ పి. శ్రావ్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



ఈ పోటీ ప్రపంచంలో పోటీ పడాలంటే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్స రం ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించా రు .ఈ సందర్భంగా కరస్పాండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన విద్యార్థులందరూ మిగిలిన విద్యార్థులు అందరితో కలిసి మెలిసి చదువుకొని మంచి మార్కులు సాధించాలని వారికి తెలియ జేశారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులందరూ అన్ని సౌకర్యాలను వినియోగిం చుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి ఇటు కళాశాల యజమాన్యానికి అటు తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచిం చారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి,నీరజ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ చెప్పేవన్నీ అబద్ధాలు :మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,ప్రొద్దుటూరు:



ఇప్పుడు షర్మిలమ్మ చెప్పేవన్నీ అబద్ధాలు అని, ఆమె జగన్ రాజకీయ అంతానికి కుట్ర పన్నారని వైయస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఫైర్ అయ్యారు. పదవీ కాంక్షతో శతృవులతో చేయి కలిపిన ఆమె.. చంద్రబాబు, సునీతతో కలిసి పోయారని ఆక్షేపించారు. అన్నాచెల్లెళ్ల అనుబంధంపై షర్మిలమ్మ మాట్లాడ్డం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే అని అభివర్ణించారు.చెల్లెలు అంటే జగన్‌కి ప్రేమ, అభిమానం అని, అందుకే స్వార్జిత ఆస్తిలోనూ వాటాలు ఇచ్చారన్న రాచమల్లు, నాడు వైయస్సార్ కూడా ఆస్తులు పంచి ఇచ్చారని గుర్తు చేశారు. అనివార్య పరిస్థితుల్లోనే ఇప్పుడు జగన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)ను ఆశ్రయించారు తప్ప, ఆయన ఆస్తుల కోసం కోర్టుకు ఎక్కలేదని స్పష్టం చేశారు. జగన్‌గారికి ఏం జరిగినా చూస్తూ ఊర్కోబోమన్న మాజీ ఎమ్మెల్యే, ఆయనతో పార్టీ నాయకులు, కార్యకర్తలది హృదయ బంధమని తేల్చి చెప్పారు.

షర్మిలమ్మ అత్యాశ, అహంకారంతో తనకు హక్కు లేని ఆస్తుల కోసం తన అన్ననే బజారుకు ఈడ్చుతోందని, దాదాపు 30 ఏళ్ల క్రితం పెళ్లైన షర్మిలకు, వైయస్సార్ చనిపోయిన తర్వాత 14 ఏళ్లకు ఏరకంగా ఆస్తి వస్తుందని రాచమల్లు ప్రశ్నించారు. అయినప్పటికీ జగన్ చెల్లి మీద ప్రేమతో తన స్వార్జిత ఆస్తిలో వాటాలు రాసిచ్చారని, పదేళ్లలో ఏకంగా రూ.200 కోట్ల సాయం చేశారని తెలిపారు. స్వార్జిత ఆస్తిలో వాటా ఇస్తూ.. ఆస్తులు అటాచ్‌మెంట్‌లో ఉండడంతో, కేసు క్లియర్ అయిన తర్వాత, బదలాయించేలా ఎంఓయూ రాశారని గుర్తు చేశారు. అయినప్పటికీ షర్మిలగారు, షేర్లు బదలాయించుకోవడంతో చట్టపరంగా తనకు ఎదురయ్యే సమస్యను గుర్తించి, జగన్‌గారు దాన్ని రద్దు చేయాలంటూ ఎన్‌సీఎల్‌టీకి దరఖాస్తు చేశారని చెప్పారు. షర్మిలమ్మ చర్య వెనక రాజకీయ ప్రయోజనాలు, పదవీకాంక్ష, అత్యాశ, అహంకారం ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే అన్నారు. తన భర్త కష్టార్జితంలో ఆడపడుచుకు వాటా ఇస్తున్నా, అభ్యంతరం చెప్పని భారతిని ప్రశంసించాల్సింది పోయి, ఆమెపైనా విమర్శలు చేయడం తగదని స్పష్టం చేశారు. ఇప్పుడు ఇన్ని విమర్శలు చేస్తున్న సీఎం చంద్రబాబు, ఏనాడైనా తన కుటుంబం గురించి, తోబుట్టువుల గురించి చెప్పారా? మాట్లాడారా? అని ప్రస్తావించిన రాచమల్లు.. జగన్‌గారి మాదిరిగా చంద్రబాబు తన సోదరీమణులకు ఒక్కటంటే ఒక్క ఆస్తిలో వాటా ఇచ్చారా? అని నిలదీశారు. ఒకరి ఇంటి ఆస్తి తగవుతో చంద్రబాబుకు ఏం సంబంధమని మాజీ ఎమ్మెల్యే చురకలంటించారు.

## 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు పరారీలో మరికొందరు

### సిద్దవటం రేంజర్ కళావతి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్దవటం రేంజ్ మద్దూరు బీటు నీళ్ల సరికోనలో శుక్రవారం తెల్లవారు జామున ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసి, 23 ఎర్రచందనం దుంగల తోపాటు ఒక ద్విచక్ర వాహనంను స్వాధీనం చేసుకున్నామని మండల కేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిద్దవటం రేంజర్ బి. కళావతి వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి శుక్రవారం తెల్లవారు జామున మద్దూరు బీటులోని అనుమానిత ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా నీళ్ళ సరికోన అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం అక్రమ రవాణాకు సిద్ధం చేసేందుకు ఎర్రచందనం దుంగలను తీసుకుని వస్తుండగా వారు తమ సిబ్బందిని చూసి వారు పారిపోతుండగా వెంటబడి వారిపై దాడులు చేసి ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. పరారైన వారికోసం తమ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారన్నారు. అక్కడ లభ్యమైన 23 ఎర్రచందనం దుంగలతో పాటు, ఒక ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొని సీజ్ చేశామన్నారు. ఎర్రచందనం దుంగలను సిద్దవటం అటవీశాఖ కార్యాలయంకు తరలించామన్నారు. పట్టుబడిన స్మగ్లర్లు తమిళనాడుకు చెందిన రంగస్వామి. భూపాలన్లను విచారించగా చాపాడు మండలం ఖాదర్ పల్లికి చెందిన జాకీర్ పేరును చెప్పారన్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల బరువు 569 కిలోలు ఉండగా, వాటి విలువ రూ. 1, 58, 085 చేస్తాయన్నారు. ఇద్దరు స్మగ్లర్లను తిరుపతి కోర్టుకు తరలించామని రేంజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సురేష్ బాబు, ఫారెస్ట్ బీటు అధికారులు దీపిక తదితరులు పాల్గొన్నారు.

## అణుశక్తి రంగ మార్గదర్శకుడికి ఘన నివాళి

ప్రజాభూమి,వేముల

అణుశక్తి రంగ మార్గదర్శకుడు డాక్టర్ హోమి బాబా జయంతి సందర్భంగా శుక్రవారం వేముల మండలంలోని యూసీఐఎల్ ప్రాజెక్టులో ఆయన చిత్రపటానికి ప్రాజెక్ట్ జీఎం ఎమ్మెస్ రావు, అధికారులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఎంఎస్ రావు మాట్లాడుతూ.. దేశంలో అణుశక్తిరంగ మార్గదర్శకుడు డాక్టర్ హోమీ జే బాబా అని కొనియాడారు. కార్యక్రమంలో కార్యక్రమానికి యాంకరింగ్‌ని ఎన్‌వి రాజేష్, పి.శ్రీహర్ష,అమ్జద్ అలీ, డాక్టర్ భవాని,సి.మతివానన్,బి.శ్రీకాంత్ సోంజోయ్ ఛటర్జీ, డా. బి. నవీన్, కెవి రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, విజయ్ కుమార్, ఎల్.రాజేష్, ఎల్.కె.రంగయ్య, ఎల్.కె.రావు, కె.నాగరాజు, జె.డి.కన్నన్, టి.సి.ఎస్.రెడ్డి, విపిన్ కుమార్ శర్మ, బిటిహోత్రి, సూర్యభాను సింగ్, హిమాన్షు తివారీ, ఎన్.వి.వి.ఎస్.బాబు, మోహన్ రెడ్డి, ఎన్.వి.రెడ్డి, పి.కె.నాయక్, బి.టి.రావు, ఇ.రాజు, ఎండీ మునీర్, గణేష్, సతీష్ బిత్ర, నరేంద్ర, కిరుపాకరణ్, యుసిఐఎల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## గృహ నిర్మాణాల కోసం ఉచిత ఇసుకను అమలు చేయాలి

### - సిద్ధవటం తాసిల్దార్ కు వినతి




ప్రజా భూమి ఒంటిమిట్ట:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్ల వచ్చునని, సిద్ధవటం మండలంలో ఉచిత ఇసుక పాలసీ అమలు కాలేదని కొంతమంది కార్మికులు శుక్రవారం తహసీల్దారు మురాషావలికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ గృహనిర్మాణాలకు ఉచిత ఇసుక పాలసీపై మాకు ఎటువంటి సమాచారం ఉన్నతాధికారుల నుంచి రాలేదన్నారు. మైనింగ్ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను తీసుకొని ఉచిత ఇసుక పాలసీపై తెలియజేస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

## దోమల నియంత్రణ - మనందరి బాధ్యత : సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యరగుడిపల్లె లో ఫ్రైడే – డ్రైడే సందర్భంగా ఇంటింటా ఫీవర్ సర్వే, మరియు లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబెట్ పిచికారీ చేసి ప్రజలకు దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగిందని సబ్ – యూనిట్ అధికారి సిద్ధయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని తెలిపారు. లార్వా నిర్మూలన కొరకు ఫ్రైడే– డ్రైడే ని పాటించాలని, పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం జరిగిందన్నారు. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో అరోగ్య కార్యకర్త నాగమణి . ఆశా కార్యకర్త రాజమ్మ పాల్గొన్నారు.



## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

### - కడప జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు

ప్రజాభూమి, వేంపల్లె

రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఎరువులు కొరత లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వేంపల్లి మండల వ్యవసాయ కార్యాలయం ని సందర్శించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. మండలం లోని వరి పైరు కోసిన రైతులు అందరూ ధాన్యం ని బయట మార్కెట్ లో తక్కువ అడుగుతుంటే, యమ్ ఎస్ పి కింద ప్రభుత్వం త్వరలో కొనబడును అని రైతులకు తెలియజేశారు. అలాగే ఇడుపులపాయ రైతు సేవా కేంద్రం ను సందర్శించి రైతు సేవా కేంద్రం నందు ఎప్పుడూ ఎరువులు కొరత ఉండరాదు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి , మరియు మండల వ్యవసాయ అధికారి కె. రాజేంద్ర ప్రసాద్, మరియు ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా యంత్ర 2కె 24 వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రెండవరోజు యంత్ర 2కె 24 జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించినట్లు మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి. వేణుగోపాల్ రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఇందులో భాగంగా ట్రైనర్ రాహుల్ రంజన్, హెడ్ ఓపెరట్షన్స్ (టెక్నికల్), ఏ ఎం కె ఇండస్ట్రీస్ ఎఫ్ 3కార్ డిజైన్ పనితీరుని విద్యార్థిని విద్యార్తులకు వివరించారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణకాంతి, వైస్ ప్రిన్సపాల్ జీవి. సుబ్బారెడ్డి ,కళాశాల అధ్యాప కులు రామేశ్వర రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, చంద్ర శేఖర్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ అరుణకాంతి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలలో పాల్గొని నిపుణ్యతను పెంపొందించు కోవాలని సూచించారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# మళ్లీ సొంత గూటికి శాంతిసుధ

## - ఎమ్మెల్యే దగ్గుపాటి సమక్షంలో భర్తతో కలిసి అనంతపురము 44వ డివిజన్ కార్పొరేటర్ టీడీపీలో చేరిక




ప్రజాభూమి, అనంతపురము

"తాము గతంలో అనుకోని కారణాలతో పార్టీ నుంచి బయటకు వచ్చాం, అయినా మేము మరో పార్టీలో చేరలేదు.. ఇండిపెండెంట్ గా పోటీ చేశాను.. ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్న అభివృద్ధి చూసి ఆయనతో పాటు ముందుకు సాగాలనుకున్నాం" అని కార్పొరేటర్ శాంతిసుధ అన్నారు. శుక్రవారం ఆమె తన భర్త మధుసూధన్ గౌడ్, 150 మంది డివిజన్ ప్రజలతో కలిసి పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా స్థానిక అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాంతి సుధా మాట్లాడుతూ, మమ్మల్ని మళ్లీ పార్టీలోకి ఆహ్వానించినందుకు ఆయనకు రుణపడి ఉంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ రాష్ట్రం కోసం ఎంతో చేస్తున్నారు..వారు చేస్తున్న అభివృద్ధి చూసే ఎంతో మంది పార్టీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని అంతా నమ్ముతున్నారన్నారు. కార్పొరేటర్ శాంతి సుధకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# మన వార్డును మనమే పరిశుభ్రంగా ఉంచుకుందాం కౌన్సిలర్ విజయకుమార్



ప్రజాభూమి, తాడిపత్రి:

వార్డులో ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని, మన వార్డును మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ విజయ కుమార్ పేర్కొన్నారు. ఈసందర్భంగా కౌన్సిలర్ విజయకుమార్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డేలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నందలపాడు 33వ వార్డుకి సంబంధించిన సచివాలయ సిబ్బందితో కలిసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఫ్రైడే డ్రైడేలో భాగంగా వార్డులో ఉదయం 6 గంటల నుంచి ర్యాలీగా వెళ్లి, దోమల నివారణ, కాలువల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవడంలోనూ ప్రజలకు చైతన్యపరిచే విధంగా ప్రతి ఇంటికి వెళ్లి అందరిని పలకరించి, మన ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని, ప్రతి ఇంటిలో చెత్తకుండీని ఏర్పాటు చేసుకొని అందులో చెత్త వేసుకొని, ఇంటి దగ్గరికి మున్సిపాలిటీ చెత్త వాహనం వచ్చినపుడు అందులోనే చెత్త వేయాలని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తనకుగాని లేకుంటే, సచివాలయ సిబ్బందికిగాని తెలిపితే వెంటనే మీ సమస్య పరిష్కారం అవుతుందని వార్డు ప్రజలకు కౌన్సిలర్ విజయకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నారాయణస్వామి, శానిటరీ సెక్రటరీ హరి, ఏఎన్ఎం భాను, సుధాకర్, రామయ్య, శిల్ప, మెప్మా ఆర్పీలు రేష్మ, వరలక్ష్మి, రాణి, తెలుగుదేశం పార్టి నాయకులు పుల్లయ్య, భాను, జయ, జడ్సన్, హనోక్ పాల్గొన్నారు.

# కుల సంఘాల నేతలతో బీజేపీ సభ్యత్వ నమోదు



ప్రజాభూమి,తాడిపత్రి

బేడ బుడగ జంగాల కుల సంఘాల నేతలతో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాయలసీమ ఇన్ ఛార్జ్ యల్లన్నగారి రామాంజనేయులు బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు. ఈసందర్భంగా యల్లన్నగారి రామాంజనేయులు మాట్లాడుతూ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రోంగల గోపి శ్రీనివాస్ పిలుపుమేరకు బీజేపీ సభ్యత్వాలను నమోదు చేయడానికి మండలవారీగా కుల సంఘాల పెద్దలను కలవడం జరిగిందని తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గం బేడ బుడగ జంగాల కుల సంఘాల పెద్దలు మిద్దె సుంకన్న, మొతే బిక్షపతి, రామంజి లింగమూర్తి, మారన్న, సిరిగిరి రవిచంద్ర లతో బీజేపీ సభ్యత్వాలను చేయించామని తెలిపారు. భారత దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను బేడ బుడగ జంగాల సంఘం సభ్యుల వివరించామని తెలిపారు. బేడ బుడగ జంగాల సంఘాల సభ్యులందరూ స్పందించి వారందరూ బీజేపీ సభ్యత్వాలు నమోదు చేయించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. బేడ బుడగ జంగాల అధ్యక్షులు మిద్ద సుంకన్న మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాలుగా దేశ ప్రజలకు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయం నుండి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ప్రజలకు ఉచిత బియ్యం ఇస్తున్నారని ప్రధానికి మా బేడ బుడగ జంగాల సంఘం తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీఓబిసి మోర్చా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాయకులు, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, బీజేపీ జిల్లా సంచార జాతుల కన్వీనర్ వీరభద్రయ్య పాల్గొన్నారు.

# ఉచితగ్యాస్ కు ఈకేవైసీ కి సంబంధం లేదు



ప్రజాభూమి, ముదిగుబ్బ

ముదిగుబ్బ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో ప్రభుత్వం అందించే ఉచితగ్యాస్ పొందేందుకంటూ తంబు వేయడానికి వినియోగదారులు రోజు పెద్దఎత్తున రావడం జరుగుతుందని ఉచితగ్యాస్ కి దీనికి సంబంధం లేదని టిడిపి ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం తుమ్మల మనోహర్ టిడిపి మండల ఉపాధ్యక్షుడు నాగలగుబ్బల సూర్యశేఖర్రాజు ఇండియన్ గ్యాస్ కార్యాలయానికి వెళ్లి కార్యాలయం ఇన్చార్జితో మాట్లాడారు. అనంతరం అక్కడ వినియోగదారులతో వారు మాట్లాడుతూ వినియోగదారులెవరు వ్యయప్రయాసలకోర్చి కార్యాలయానికి రాకండని, గ్యాస్ డెలివరీ తీసుకున్నప్పుడు కూడా ఈకేవైసీ పూర్తి చేసుకోవచ్చని తంబు కేవలం ఈకేవైసీ కి మాత్రమే తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉచిత గ్యాస్ కి ఈకేవైసీ కి ఎలాంటి సంబంధం లేదని అయితే ప్రతి వినియోగదారుడు ఈకేవైసీ తప్పక చేయించుకొని ఫోన్ నెంబరు లింక్ చేసుకోవాలని సూచించారు. వినియోగదారుడు గ్యాస్ బండ కొన్నప్పుడు అప్పుడే డెలివరీ బాయ్ వద్ద తూకం, సీలు తప్పక చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా భద్రత కోసం సురక్ష గ్యాస్ రబ్బర్ ట్యూబ్ ను వాడాలన్నారు. ముదిగుబ్బ కార్తికేయ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో ఇప్పటివరకు 14800 కనెక్షన్లు యాక్టివ్ లో ఉండగా 2900 కనెక్షన్లు ఇనాక్టీవ్ లో ఉన్నాయని, ఇందులో 4906 దీపం వినియోగదారులు ఉన్నారని, ఇప్పటివరకు ఈకేవైసీ 75% పూర్తయిందని కార్యాలయ మేనేజర్ శేషు వారికి తెలియజేశారు.

# పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము





పరిశ్రమలు జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అని, జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 51వ జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఉపాధి అవకాశాలు సృష్టించే తయారీ , సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పించాలని పరిశ్రమల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలను అన్ని రకాలుగా ప్రోత్సాహించాలని ఆదేశించారు. జిల్లాలో 2020-23, 2023-27 ఇండస్ట్రియల్ పాలసీల నందు 8 యూనిట్లకు గాను రూ.32.62 లక్షల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయములో ఆమోదించవలసిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్టాండప్ ఇండియా పథకం ప్రగతిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజరు, జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజరు జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామిక పార్కుల స్థాపన ఎంతో అవసరము ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి జిఎం.శ్రీధర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, కమర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్ మురళీమోహన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, డిటిసి వీర్రాజు, ఏపీపీసీబీ ఈఈ ముని ప్రసాద్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, ఏపీఐఐసీ జెడ్ఎం సోనీ, ఎల్డీఎం నర్సింగరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఏపీఎస్ఎఫ్సి బిఎం మహేష్, పరిశ్రమల శాఖ ఏడి రాజశేఖర్ రెడ్డి, డిపిఓ కార్యాలయం ఏవో నాగరాజు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, ఫ్యాప్సీ ప్రతినిధి శేషాంజనేయులు, ఫ్యాప్సియా ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి వెంకటేష్, సిక్కి ప్రతినిధి రాజ్ కుమార్, డిఐఎ రెప్రజెంటేటివ్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి "అర్బన్ మార్కెట్" ఆలంబన

## - మెప్మా ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

ప్రజాభూమి, అనంతపురము



నగరం, పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడానికి అర్బన్ మార్కెట్ పేరుతో ఏర్పాటు చేస్తున్న ప్రదర్శన-విక్రయశాల ఆలంబనగా నిలుస్తుందని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. ప్రతి నెలా స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ప్రదర్శనను ఏర్పాటు చేసి, ప్రజలకు వస్తువులను విక్రయించగా వచ్చిన డబ్బుతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళలు తమ చేతివృత్తులతో ఇంటి వద్ద, తక్కువ పెట్టుబడితో మంచి వస్తువులు నాణ్యతగా తయారు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తానే వస్తువులను కొని ఉపయోగిస్తానని, ప్రతి ఒక్కరూ మెప్మా సభ్యులు తయారుచేసిన వస్తువులు కొనాలని సూచించారు. అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ మాట్లా డుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇలాంటి విక్రయిశాలలు ఎంతో తోడ్పడతాయన్నారు. మహిళలు తమ చేతివృత్తుల ద్వారా రూపొందించిన వస్తువులకు మార్కెట్ కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబనను సాధిస్తారని, అందుకు ప్రజలు నాణ్యమైన వీరి ఉత్పత్తులను కొని బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్, సిబ్బంది, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత పశుగణను ప్రారంభించిన ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి

ప్రజాభూమి, తాడిపత్రి:



తాడిపత్రి మండలానికి సంబంధించి అఖిల భారత పశుగణనను శుక్రవారం శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి ప్రారంభించారు. తన నివాసంలో శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి స్వహస్తాలతో అర్బన్ ఏరియాలో ఉన్న నలుగురు ఎన్యుమరేటర్స్ కి ప్రభుత్వం నుంచి వచ్చిన లాజిస్టిక్స్ ని అందజేశారు. ఈసందర్భగా శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ ఇందులో ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్స్ వెళ్లి ఆ హౌస్ హోల్డ్ లో ఉన్నటువంటి పశువులు అంటే ఒక పాడి పశువులే కాకుండా మేకలు, గొర్రెలు, కోళ్లు, పావురాలు, కుక్కలు,పిల్లులు అన్ని రకాల పశువులని గణన చేసి, ఇవన్నీ ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం 25.10.2024 నుండి 28.02.2025 వరకు కంటిన్యూగా కొనసాగుతుందన్నారు. ఇది భారతదేశమంతా జరుగుతున్నటువంటి కార్యక్రమని తెలిపారు. ఇందులో తాడిపత్రి నుంచి 12మంది, పెద్దపప్పూరు మండలంలో 5మంది ఎన్యుమరేటర్స్ , యాడికి మండలంలో 5మంది ఎన్యుమరేటర్స్ ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ ఎన్యుమరేటర్స్ ప్రతి ఇంటిని సందర్శించి అందులో ఉన్నటువంటి పశు సంపాదన లెక్కించినప్పుడు ఆ సమయంలో చేసిన పనికి గుర్తుగా ఆ ఇంటికి అతికించడానికి స్టిక్కర్స్ కూడా సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి తన ఎన్యుమరేటర్స్ చేసిన తర్వాత ఆన్లైన్లో అక్కడే డేటా కలెక్ట్ చేయాలని, అది చేసిన తర్వాత దీన్ని అతికించాలని ఈ విధంగా వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. దీనిపైన సూపర్వైజర్స్ ని అపాయింట్ చేయడం జరిగిందని, సూపర్వైజర్స్ ఇన్వరేషన్ చేస్తున్నటువంటి ఎన్యుమరేటర్స్ యొక్క వర్కు సూపర్వైజర్ చేస్తూ వస్తారన్నారు. ఇది ఈకార్యక్రమం నాలుగు నెలల పాటు కంటిన్యూగా జరుగుతుందని, వీటిని బేస్ చేసుకొని కేంద్ర ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాల్లో పశు సంవర్ధక శాఖకు ఇవ్వవలసిన బడ్జెట్, వ్యాక్సిన్ కు సంబంధించినది ఏదైనా సరే ఈ పశువుల పైన ఆధారపడే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎన్యుమరేటర్స్ మహమ్మద్ వలి, జ్యోష్న, అనిత, మమత, తాడిపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్ భాష, పశువైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# "అనంత" జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

## కర్నూలులో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ

## ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుపై చర్చించిన మంత్రి, ఎమ్మెల్యే

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



నిరంతరం కరువు కాటకాలతో కునారిల్లుతున్న.. దేశంలోనే రెండో క్షామ పీడత ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. టీజీ భరత్ ను అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి శుక్రవారం మధ్యాహ్నం కర్నూలు నగరానికి వెళ్లి పరిశ్రమల మంత్రిని కలిశారు. కర్నూలు నగరంలోని మంత్రి కార్యాలయంలో టీజీ భరత్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంతో పాటు పలు అంశాల గురించి చర్చించారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు. అనంతపురం నగరంలో కూడా మహిళలు ఎక్కువ మంది ఉన్నారని, వారు పని చేసేందుకు ఉత్సాహంగా ఉన్నా, మానవ వనరులు అందుబాటులో పుష్కలంగా ఉన్నప్పటికీ సరైన ఉపాధి లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అందుకే అనంతపురము సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. వేల మందికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకొచ్చిన అన్ని అంశాలపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అనంతపురం వస్తానని అక్కడ అన్ని అంశాలు చర్చించుకుందామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో వినికిడి వైద్య పరీక్షలు

## -అవసరమైన వారందరికీ త్వరలో యంత్ర పరికరాలు




ప్రజాభూమి, హిందూపురం టౌన్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మంజువాణి, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. బి . లింగన్న ఆధ్వర్యంలో శుక్రవారం హిందూపురం జిల్లా ఆసుపత్రి లోని త్వరిత చికిత్స కేంద్రం, దీన దయాల్ శ్రవణ ఫౌండేషన్ , జాతీయ వినికిడి లోప నిర్మూలన,నియంత్రణ కార్యక్రమం, నేషనల్ హెల్త్ మిషన్ సంయుక్తంగా వినికిడి లోప సమస్య గల పిల్లలకు ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లాలోని పలు గ్రామాల నుండి వినికిడి సమస్యలతో వచ్చిన 0-19 సంవత్సరాల పిల్లలు, పెద్దలు 85 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా స్పెషలిస్ట్ డాక్టర్లచే స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో పలువురికి వినికిడి పరికరాలు అవసరమని నిర్ధారించగా అందులో పిల్లలు 77 ,పెద్దలు 8 మంది ఉన్నారు.ఈ క్యాంపునకు హాజరైన పిల్లలు, వారి తల్లిదండ్రులకు వినికిడి సమస్యల పై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. వినికిడి యంత్రాలు అవసరమైన వారందరికీ త్వరలోనే అందజేస్తామని దీన్ దయాల్ సొసైటీ స్టేట్ చైర్మన్ ఆర్ రామాంజనేయులు, కోఆర్డినేటర్ పవన్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ డేవిడ్ రాజు, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత, ఈ ఎన్ టి వైద్యులు రాజేష్, చిన్న పిల్లల వైద్యులు కీర్తి, దంత వైద్యులు అపర్ణ, ఆడియాలజిస్ట్ గీత, మేనేజర్ డి.రజిత, డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు

# జాతీయ పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి కన్వీనర్

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లో జాతీయ పశుగణన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప శుక్రవారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటా ఉన్న ఆవులు, గేదెలు , గొర్రెలు, మేకలు, కోళ్లు, పిల్లులు తదితర జంతువులు ఏ గ్రామంలో ఎవరి ఇంట ఎన్ని ఉన్నాయన్న పశుగణనను ఈనెల 25 నుండి 2025 ఫిబ్రవరి 28 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షిలో జాతీయ పశుగణన గోడపత్రికలను టిడిపి కన్వీనర్ జయప్ప తదితరులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ , పశుసంవర్ధక శాఖ ఏడి మోహన్రావు, పశు వైద్యులు హేమలత, పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677